
వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
ఆదివారం, డిసెంబరు 28, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## శాంతి చర్చలకు మొగ్గు చూపకపోతే సైనిక చర్యే..
## ఉక్రెయిన్‌కు పుతిన్ హెచ్చరిక



- లక్ష్యాల సాధన కోసం ఎంతటికైనా తెగిస్తామన్న రష్యా అధ్యక్షుడు
- ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు
- 500 డ్రోన్లు, 40 క్షిపణులతో విరుచుకుపడిన సైన్యం
- ఫ్లోరిడాలో డొనాల్డ్ ట్రంప్‌తో నేడు భేటీ కానున్న జెలెన్‌స్కీ
- ఉక్రెయిన్‌కు భారీ ఆర్థిక సాయం ప్రకటించిన కెనడా

# రైతుల్ని ఏకం చేయాలి

- నరేగా మార్పులపై గ్రామస్థాయి ఉద్యమానికి పిలుపు
- జీ రామ్‌జీ చట్టంతో అన్నదాతలకు తీవ్ర నష్టం
- ఇండియా కూటమి పార్టీలతో కలిసి ముందుకు: సీఎం రేవంత్



న్యూఢిల్లీ, డిసెంబరు 27 : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా)లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులకు వ్యతిరేకంగా రైతులు, కూలీలను సంఘటితం చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నరేగాను బలహీనపరిచే ప్రయత్నాలను పల్లెపల్లెకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని, గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున 'ఉపాధి ఉద్యమం' నిర్మించాలని పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో శనివారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆయన ఈ ప్రతిపాదన చేశారు. నరేగా స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన జీ రామ్‌జీ చట్టం రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేదలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని సీఎం హెచ్చరించారు. కోట్లాది గ్రామీణ కార్మికులకు జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం ద్వారా గ్రామీణ వ్యవస్థనే కూల్చే ప్రయత్నం

(మిగతా 2వ పేజీలో)



## రెండేళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వంపై
## తిరుగుబాటు మొదలైంది ::: కేటీఆర్

మహబూబాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఇవాళ మహబూబాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన వారికి, స్వల్ప తేడాతో ఓడిన వారికి, పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో మాట్లాడుతూ కేటీఆర్ ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన గౌరవ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లకు శుభాకాంక్షలు. గెలిచిన వారికేగాక అధికార పార్టీ డబ్బును, ఆగడాలను ఎదిరించి తక్కువ ఓట్ల తేడాతో ఓడిన బీఆర్ఎస్ తరఫు సర్పంచ్ అభ్యర్థులకు కూడా అభినందనలు తెలియజేస్తున్నా. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం అలుపెరగకుండా కృషిచేసిన కార్యకర్తలకు కూడా నా అభినందనలు. సాధారణంగా సర్పంచ్ ఎన్నికలకు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అధికార పార్టీకి అనుకూలంగానే ఫలితాలు వస్తాయి. అధికార పార్టీకి ఓటస్తే తమ ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుందని ఓటర్లు ఆలోచిస్తారు. కానీ ఇయ్యాల తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బీఆర్ఎస్ తరఫు అభ్యర్థులు కూడా విజయాలు సాధించారు' అన్నారు.'సర్పంచ్ ఎన్నికల

(మిగతా 2వ పేజీలో)



## ఏ11గా అల్లు అర్జున్

- సంధ్య థియేటర్ తొక్కిసలాటపై పోలీసుల చార్జిషీట్
- యాజమాన్యం నిర్లక్ష్యం, హీరో రాకతోనే దుర్ఘటన
- మొత్తం 23 మంది నిందితులు..
- మహిళ మృతి, బాలుడు కోమాలోకి

హైదరాబాద్ , డిసెంబరు 27 :పుష్ప2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య 70 ఎంఎం థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై చిక్కడపల్లి పోలీసులు న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ దుర్ఘటనలో మహిళ మృతి,

(మిగతా 2వ పేజీలో)

## "డ్రగ్స్" కేసుపై బాంబు పేల్చిన బండి సంజయ్

- పండుగలప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా?
- అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది?
- అనేక మంది సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి కదా?
- కేసీఆర్ కుటుంబ సభ్యులకు సైతం తమతోపాటు డ్రగ్స్ తీసుకున్నారని నిందితులు వాంగ్మూలమిచ్చారు
- నిందితుల వాంగ్మూలంతోపాటు ఆడియో, వీడియోలను రికార్డు చేసింది
- ఆ ఆధారాలన్నీ ఏమయ్యాయో ఎందుకు విచారణ జరపడం లేదు?
- అసలు ఈగల్ టీం బాధ్యతలు నిర్వర్తిస్తోందా?
- రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



'పండుగలు, నూతన సంవత్సరం వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితం అవుతున్నారే తప్ప రాష్ట్ర పభుత్వం సీరియస్ గా వ్యవహరించడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన

(మిగతా 2వ పేజీలో)



## వివాహంతో ముగిసిన రేప్ కేసు దోషిపై శిక్షను రద్దు చేసిన సుప్రీంకోర్టు

అరుదైన పరిణామమని వ్యాఖ్యానించిన ధర్మాసనం

న్యూఢిల్లీ:విభేదాలతో ఒక మహిళ తనపై అత్యాచార కేసు నమోదు చేసిన వ్యక్తినే చివరికి పెళ్లాడుతుందని తాము ముందే ఊహించామని, తమ 'సిక్స్త్ సెన్స్' అదే చెప్పిందని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాధితురాలు, నిందితుడు వివాహం చేసుకుని సంతోషంగా జీవిస్తున్న నేపథ్యంలో

(మిగతా 2వ పేజీలో)

## గత సర్కార్ రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసింది

- అప్పుల భారం ఉన్నా సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయి
- అనంతనగర్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్ల ప్రారంభం
- రైతులు, పేదలే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



నేలకొండపల్లి, డిసెంబరు 28:గత పాలకులు ప్రజలపై రూ.8 లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోపినా, ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఆపకుండా కొనసాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా

(మిగతా 2వ పేజీలో)

## రాష్ట్రాల హక్కులే లక్ష్యం: రాహుల్

జీ రామ్ జీతో పేదల ఉపాధికి గండి
ఫెడరల్ వ్యవస్థను కూల్చే ప్రయత్నం




న్యూఢిల్లీ, డిసెంబరు 27:మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం రాష్ట్రాలపై ప్రత్యక్ష దాడేనని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్రంగా విమర్శించారు. ఈ చర్య ద్వారా రాష్ట్రాల నిర్ణయాధికారాన్ని కేంద్రం తన చేతుల్లోకి లాక్కునే

(మిగతా 2వ పేజీలో)



## ఈగిల్ విచారణలో రకుల్ సోదరుడి పేరు

- రెండోసారి డ్రగ్స్ లింక్ బయటపడటం సంచలనం
- అమన్‌ప్రీత్‌పై వేటకు ప్రత్యేక పోలీసు బృందాలు

## పాలమూరు నిర్లక్ష్యమే 90 టీఎంసీల నష్టానికి కారణం

- కాళేశ్వరం వేగం పాలమూరుకు ఇవ్వలేదు
- నీటి హక్కుల కోల్పోవడంలో రెండు ప్రభుత్వాలదే తప్పు
- డైవర్షన్ల పేరుతో కొత్త కరప్షన్: కవిత ఫైర్




నాగర్‌కర్నూల్, డిసెంబరు 27:పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై ప్రభుత్వాల నిర్లక్ష్యం తెలంగాణకు భారీ నష్టాన్ని తెచ్చిపెట్టిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును పరుగులు పెట్టించిన వేగం పాలమూరు ప్రాజెక్టుకు ఇవ్వకపోవడమే కృష్ణా జలాల్లో 90 టీఎంసీల నీటి వాటా చేజారడానికి ప్రధాన కారణమని ఆమె వ్యాఖ్యానించారు. నిర్దేశించిన గడువులో ప్రాజెక్టు పూర్తయ్యి ఉంటే ఈ రోజు తెలంగాణకు నీటి హక్కుల విషయంలో బలమైన స్థానం ఉండేదని పేర్కొన్నారు.ఈ వ్యవహారంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సమానంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని కవిత అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభమైన నిర్లక్ష్యం కాంగ్రెస్ పాలనలోనూ కొనసాగుతోందని విమర్శించారు. అప్పటి ప్రభుత్వంలో లెక్కలేనంత అవినీతి జరిగిందని, నాటి మంత్రి హరీశ్‌రావు నిర్వాకంతో కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో

(మిగతా 2వ పేజీలో)

# “డ్రగ్స్” కేసుపై బాంబు పేల్చిన బండి సంజయ్

‘డ్రగ్స్ కేసు’ విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తుల పేర్లు, సినీ ప్రముఖులు ఉన్నారంటూ బండి సంజయ్ బాంబు పేల్చారు. డ్రగ్స్ కేసులో పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులకు డ్రగ్స్ విక్రయదారులతో సంబంధాలున్నాయని తేలిందన్నారు. ఆ కుటుంబ సభ్యులు సైతం తమతో కలిసి డ్రగ్స్ తీసుకున్నారని డ్రగ్స్ కేసులో పట్టుబడి నిందితులు ఆనాడు అకున్ టీం ఎదుట వాంగ్మూలమిచ్చారని పేర్కొన్నారు. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకొస్తే తన కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్తు సమాధి అవుతుందని భయపడ్డ నాటి సీఎం కేసీఆర్ అకున్ సబర్వాల్ ను అర్ధాంతరంగా డ్రగ్స్ కేసు బాధ్యతల నుండి తప్పించారని తెలిపారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదికను, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారని మండిపడ్డారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీంకు అప్పగించలేదని, వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదని తెలిపారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న “ఈగల్” టీం వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్ ను విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈగల్ టీం విచారణ తీరుపైనా ఈ సందర్భంగా బండి సంజయ్ అనుమానం వ్యక్తం చేశారు. ఈగల్ టీంకు నిజంగా లీగల్ గా అధికారాలున్నాయా? అని ప్రశ్నించారు. ఈగల్ టీంలో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు అధికారులు మాత్రం డబ్బులకు అమ్ముడుపోయి డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని తెలిపారు. నిన్నటి ఈగల్ టీం దాడిలో పెడ్లర్ల నుండి డ్రగ్స్ కొనుగోలు చేసిన ఇంతవరకు ఎందుకు అరెస్ట్



చేయలేదు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విచ్చల విడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే... అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి ‘డ్రగ్స్ కేసు’ విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు. అట్లా కాకుండా డ్రగ్స్ కేసు విచారణ తేల్చకుండా తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసినంత మాత్రాన రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన సాధ్యం కానేకాదని స్పష్టం చేశారు.

## వివాహంతో ముగిసిన రేప్ కేసు దోషిపై శిక్షను రద్దు చేసిన సుప్రీంకోర్టు

రేప్ కేసులో విధించిన శిక్షను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఈ అరుదైన తీర్పు ఇచ్చింది.మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి అత్యాచారం చేశాడన్న కేసులో దోషిగా తేలి పదేళ్ల కఠిన కారాగార శిక్ష అనుభవిస్తున్నాడు. ట్రయల్ కోర్టు, హైకోర్టులు అతడిని దోషిగా నిర్ధారించడంతో చివరకు అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసును జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం విచారించింది.కేసు విచారణ సందర్భంగా బాధితురాలు, నిందితుడు ఇప్పటికే వివాహం చేసుకుని గత ఆరు నెలలుగా కలిసి జీవిస్తున్న విషయం కోర్టు దృష్టికి వచ్చింది. ఈ పరిణామాన్ని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, హైకోర్టు విధించిన శిక్షను రద్దు చేస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. “బాధితురాలు ఒకవేళ వివాహానికి అంగీకరిస్తే ఇద్దరూ మళ్లీ కలిసిపోతారని మేం ముందే ఊహించాం. మా సిక్స్త్ సెన్స్ అదే చెప్పింది. ఇలాంటి కేసులు నిజంగా అరుదైనవే” అని న్యాయమూర్తులు పేర్కొన్నారు.ఈ కేసు నేపథ్యాన్ని వివరిస్తూ, 2015లో సామాజిక మాధ్యమాల ద్వారా ఇద్దరికీ పరిచయం ఏర్పడిందని, కొంతకాలం సహజీవనం చేశారని కోర్టు గమనించింది. అనంతరం విభేదాలు తలెత్తడంతో పెళ్లి వాయిదా పడిందని, ఆ సమయంలో యువతి ఆగ్రహంతో అత్యాచార ఆరోపణలతో ఫిర్యాదు చేసినట్లు వెల్లడైంది. 2021లో ఎఫ్ఐఆర్ నమోదు కాగా, గత ఏడాది ట్రయల్ కోర్టు దోషిగా తేల్చింది. హైకోర్టులోనూ అదే తీర్పు కొనసాగింది.అప్పీల్ సందర్భంగా సుప్రీంకోర్టు ఇద్దరినీ, వారి కుటుంబసభ్యులను పిలిపించి వివాహానికి ఇరువైపులా సమ్మతి ఉందని నిర్ధారించింది. పెళ్లి చేసుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఆ తరువాత వివాహం జరగడంతో కేసును తిరిగి విచారించిన ధర్మాసనం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న అసాధారణ అధికారాలను ఉపయోగించి ఎఫ్ఐఆర్, ట్రయల్ కోర్టు తీర్పును రద్దు చేసింది. దీంతో హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసు కూడా నిర్వీర్యమైందని స్పష్టం చేసింది.



## పాలమూరు నిర్లక్ష్యమే 90 టీఎంసీల నష్టానికి కారణం

ఇప్పటికీ మూడే మోటార్లు పనిచేస్తున్నాయని తెలిపారు.తెలంగాణ జాగృతి ‘జనం బాట’ కార్యక్రమంలో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో పర్యటించిన కవిత వట్టెం రిజర్వాయర్, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను పరిశీలించారు. రిజర్వాయర్ సామర్థ్యం, నిర్వాసితుల సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. అనంతరం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవల పరిస్థితిని పరిశీలించారు.విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వరద జలాల ఆధారంగా నల్లమల సాగర్‌ను నిర్మించేందుకు ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలు తెలంగాణ ప్రయోజనాలకు ముప్పుగా మారుతాయని హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో డైవర్షన్ల పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి కొత్త కరప్షన్‌కు శ్రీకారం చుట్టారని ఆరోపించారు. స్వల్ప నిధులతో పూర్తయ్యే పనులకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ఈ పథకంలో రెండు తట్టల మట్టికూడా తీయలేదని మండిపడ్డారు.

### శాంతి చర్చలకు మొగ్గు చూపకపోతే సైనిక చర్యే..

## ఉక్రెయిన్‌కు పుతిన్ హెచ్చరిక

**లక్ష్యాల సాధన కోసం ఎంతటికైనా తెగిస్తామన్న రష్యా అధ్యక్షుడు**

**ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు**

**500 డ్రోన్లు, 40 క్షిపణులతో విరుచుకుపడిన సైన్యం**

**ఫ్లోరిడాలో డొనాల్డ్ ట్రంప్‌తో నేడు భేటీ కానున్న జెలెన్స్కీ**

**ఉక్రెయిన్‌కు భారీ ఆర్థిక సాయం ప్రకటించిన కెనడా**



ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న యుద్ధంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. కీవ్ (ఉక్రెయిన్) పాలకులకు శాంతియుత మార్గంలో వివాదాన్ని పరిష్కరించుకోవడం ఇష్టం లేదని విమర్శించారు. ఒకవేళ దౌత్యం విఫలమైతే ‘ప్రత్యేక సైనిక చర్య’ తప్పదని, లక్ష్యాలన్నింటినీ బలప్రయోగం ద్వారానే సాధిస్తామని హెచ్చరించారు. పుతిన్ ఈ వ్యాఖ్యలు చేస్తున్న సమయంలోనే రష్యా దళాలు ఉక్రెయిన్‌పై కనీవినీ ఎరుగని రీతిలో దాడులకు తెగబడ్డాయి. రాత్రంతా జరిగిన ఈ దాడుల్లో సుమారు 500 డ్రోన్లు, 40 క్షిపణులను రష్యా ప్రయోగించింది. ఈ భీకర దాడిలో ఒకరు మృతి చెందగా, 27 మంది గాయపడ్డారు. రష్యాకు యుద్ధం ఆపే ఉద్దేశం లేదనడానికి ఈ 10 గంటల విధ్వంసమే నిదర్శనమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు.దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న ఈ యుద్ధానికి ముగింపు పలికే మార్గాలను వెతకడానికి జెలెన్స్కీ నేడు అమెరికాలో డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నారు. ఫ్లోరిడాలో జరగనున్న ఈ సమావేశంలో భద్రతా హామీలు, వివాదాస్పద ప్రాంతాలపై చర్చించనున్నారు. ట్రంప్‌తో భేటీకి ముందు కెనడా చేరుకున్న జెలెన్స్కీ శాంతి స్థాపన కోసం తాము చేస్తున్న ప్రయత్నాలకు రష్యా అడ్డుతగులుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉక్రెయిన్‌పై రష్యా జరుపుతున్న దాడులను కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా ఖండించారు. ఈ దాడులను ఆయన ‘అమానవీయమైనవి’గా అభివర్ణించారు. శాంతి స్థాపన జరగాలంటే రష్యా సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ఉక్రెయిన్ పునర్నిర్మాణం కోసం కెనడా ప్రభుత్వం 2.5 బిలియన్ కెనడియన్ డాలర్ల (సుమారు 1.82 బిలియన్ యూఎస్ డాలర్లు) భారీ ఆర్థిక సాయాన్ని ప్రకటించింది.

## ఈగిల్ విచారణలో రకుల్ సోదరుడి పేరు

**రెండోసారి డ్రగ్స్ లింక్ బయటపడటం సంచలనం**

**అమన్‌ప్రీత్‌పై వేటకు ప్రత్యేక పోలీసు బృందాలు**



హైదరాబాద్ సిటీ, డిసెంబరు 27:హైదరాబాద్‌లో డ్రగ్స్ వ్యవహారం మరోసారి సినీ వలయానికి చేరుకుంది. ప్రముఖ సినీనటి రకుల్‌ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ సింగ్ మాదకద్రవ్యాల వినియోగానికి పాల్పడినట్టు ఈగిల్ బృందం గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. ఇటీవల అరెస్టయిన డ్రగ్ పెడ్లర్ల విచారణలో అమన్‌ప్రీత్ పేరు బయటపడిందని తెలిపారు.ట్రూప్‌బజార్‌కు చెందిన డ్రగ్ పెడ్లర్లు నితిన్ సింఘానియా, శ్రనిక్ సింగ్వీని అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుంచి 43 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో డ్రగ్స్ కొనుగోలు చేసిన వారి వివరాలు సేకరించగా.. అందులో అమన్‌ప్రీత్‌తో పాటు ఆయన స్నేహితుల పేర్లు ఉన్నట్టు తేలింది.డ్రగ్స్ కేసులో అమన్‌ప్రీత్ పేరు రావడం ఇదే తొలిసారి కాదు. గత ఏడాది నార్సింగి పరిధిలో పట్టుబడ్డ డ్రగ్స్ ముఠా కేసులోనూ ఆయన పాత్ర ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. అప్పట్లో నిర్వహించిన పరీక్షల్లో డ్రగ్స్ వినియోగం జరిగినట్టు నిర్ధారణ అయింది. ఇప్పుడు మరోసారి డ్రగ్స్ లింక్ బయటపడటంతో పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.అమన్‌ప్రీత్‌ను అదుపులోకి తీసుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్టు డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తెలిపారు. ఈ కేసులో ఎంత పెద్దవారున్నా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అమన్‌ప్రీత్ చిక్కితే సినీ పరిశ్రమకు చెందిన మరికొందరి పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.

## రాష్ట్రాల హక్కులే లక్ష్యం: రాహుల్

ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. ప్రధాని మోదీ ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయం ఫెడరల్ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేశారు.శనివారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం రాహుల్‌గాంధీ మాట్లాడారు. నరేగా వంటి కీలక పథకాన్ని ఎలాంటి అధ్యయనం లేకుండా, మంత్రివర్గాన్ని కూడా సంప్రదించకుండా రద్దు చేయడం నోట్ల రద్దు నిర్ణయాన్ని గుర్తుకు తెస్తోందని వ్యాఖ్యానించారు.“నరేగా కోట్లాది మంది కార్మికులకు కనీస వేతనానికి హామీ ఇచ్చిన పథకం. గ్రామీణ పేదలకు జీవనాధారంగా నిలిచింది. ఈ పథకం వల్ల కార్మికులు అవమానకరమైన పరిస్థితుల్లో పనిచేయాల్సిన అవసరం లేకుండా రక్షణ లభించింది. ఇప్పుడు ఆ రక్షణ వ్యవస్థను కూల్చే కుట్ర జరుగుతోంది” అని రాహుల్ అన్నారు.నరేగా ద్వారా గ్రామ పంచాయతీలకు నిధుల పంపిణీ, నిర్ణయాధికారాలు లభించాయని, గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య భాగస్వామ్యం బలపడిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఈ పథకాన్ని తొలగించడం అంటే గ్రామ పంచాయతీ వ్యవస్థను బలహీనపరచడమేనని హెచ్చరించారు. జీ రామ్ జీ చట్టం పేరుతో పేదలపై భారం మోపుతూ, కార్పొరేట్లకు లాభం చేకూర్చే విధానాన్ని కేంద్రం అమలు చేస్తోందని ధ్వజమెత్తారు.రాష్ట్రాలకు చెందాల్సిన నిధులను కేంద్రం స్వాధీనం చేసుకోవడం, నిర్ణయాధికారాన్ని లాక్కోవడం దేశ సమాఖ్య వ్యవస్థకు తీవ్ర విఘాతమని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు.

## ఏ11గా అల్లు అర్జున్



ఆమె కుమారుడు జీవచ్ఛవంగా మారడానికి థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యంతోపాటు హీరో అల్లు అర్జున్ రాక కూడా కారణమని పేర్కొంటూ ఆయన్ను ఏ11గా చేర్చారు. మొత్తం 23 మంది నిందితులుగా చార్జిషీట్‌లో పోలీసులు పేర్కొన్నారు.ఈ నెల 24న చార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేసిన పోలీసులు, శనివారం దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. చార్జిషీట్ ప్రకారం.. గత ఏడాది డిసెంబరు 4న రాత్రి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప2 సినిమా ప్రీమియర్ షో నిర్వహించారు. ఈ షోకు అల్లు అర్జున్ రావద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలగవచ్చని పోలీసులు ముందుగానే హెచ్చరించినప్పటికీ, థియేటర్ యాజమాన్యం, నిర్వాహకులు, హీరో అల్లు అర్జున్ ఆ సూచనలను పట్టించుకోలేదని పేర్కొన్నారు.పోలీసుల అభ్యంతరాలను లెక్కచేయకుండా అల్లు అర్జున్ ప్రీమియర్ షోకు రావడం, థియేటర్‌కు కొంత దూరం నుంచే ఓపెన్‌టాప్ జీపులో అభిమానులకు అభివాదం చేస్తూ రావడం, బౌన్సర్లు, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది జనాన్ని అడ్డుకోవడం, నెట్టివేయడం వంటి చర్యలతో పరిస్థితి అదుపు తప్పిందని చార్జిషీట్‌లో వివరించారు. ఈ క్రమంలో వందలాది మంది ఒకరిపై ఒకరు పడిపోవడంతో రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ అపస్మారక స్థితికి చేరి ఇప్పటికీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ ఘటనలో థియేటర్ యాజమాన్యం, నిర్వాహకులు, అల్లు అర్జున్, బౌన్సర్లు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు జరిపి, 50 మంది సాక్షులను విచారించినట్లు చిక్కడపల్లి ఏసీపీ రమేశ్ వెల్లడించారు. దర్యాప్తులో సేకరించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా 23 మంది ఈ దుర్ఘటనకు బాధ్యులని గుర్తించామని చెప్పారు.థియేటర్ యాజమాన్యం, నిర్వాహకులను ఏ1, ఏ2గా, అల్లు అర్జున్‌ను ఏ11గా చేర్చినట్లు తెలిపారు. నిందితుల్లో థియేటర్ యాజమాన్యం, సిబ్బంది 10 మంది, 8 మంది బౌన్సర్లు, అల్లు అర్జున్, ఆయన వ్యక్తిగత సిబ్బంది నలుగురు ఉన్నారని వివరించారు. నిందితులపై ఐపీసీ సెక్షన్ 304 పార్ట్2 కింద అభియోగాలు నమోదు చేసినట్లు తెలిపారు. నేరం రుజువైతే గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉందని పోలీసులు స్పష్టం చేశారు.

## రైతుల్ని ఏకం చేయాలి

జరుగుతోందని మండిపడ్డారు. నరేగా రద్దు అంటే రాష్ట్రాల నిర్ణయాధికారాన్ని లాక్కోవడమేనని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలోని తొమ్మిది రాష్ట్రాల్లో ఇండియా కూటమికి చెందిన పార్టీలు అధికారంలో ఉన్నాయని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి, వారందరినీ కలుపుకుని నరేగాకు మద్దతుగా జాతీయ స్థాయి ఉద్యమం చేపట్టాలని సూచించారు. రైతులు, కూలీలను అవగాహనతో కూడిన పోరాటానికి సిద్ధం చేయాల్సిన సమయం వచ్చిందని అన్నారు.

### కాంగ్రెస్ సంప్రదాయ ఓటర్లపై కుట్ర

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ సంప్రదాయ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని కుట్రపూరిత విధానాలు అమలు చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. పాత చట్టాలను తొలగించి, కొత్త చట్టాల పేరుతో దళితులు, గిరిజనులు, మైనార్టీలను రాజకీయంగా బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. సమగ్ర ఓటరు జాబితా సవరణ పేరుతో తమకు వ్యతిరేకంగా ఉండే వర్గాల ఓట్లను తొలగించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ఓటు చోరీపై కాంగ్రెస్ చేపట్టిన ఉద్యమానికి దేశవ్యాప్తంగా మంచి స్పందన లభించిందని, దాంతో బడుగు వర్గాలు పార్టీకి మరింత దగ్గరయ్యాయని తెలిపారు. నరేగా ఉద్యమంతో రైతాంగం కూడా కాంగ్రెస్ వైపు పూర్తిగా మొగ్గు చూపుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

### సోనియా, రాహుల్‌తో రేవంత్ భేటీ

సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరయ్యేందుకు శుక్రవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, శనివారం ఉదయం ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిణామాలు, పంచాయతీ ఎన్నికల ఫలితాలు, భవిష్యత్తు కార్యాచరణపై వారి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.

## రెండేళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది



సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డంపెట్టుకుని తిమ్మినిబమ్మిని చేసే ప్రయత్నం చేసింది. స్వల్ప తేడాతో బీఆర్ఎస్ గెలిచిన చోట్ల రీ కౌంటింగ్ పేరు చెప్పి ఫలితాలను తారుమారు చేసింద్రు. కొన్ని ప్రాంతాల్లో ముందుగా బీఆర్ఎస్ గెలిచినట్లు చెప్పి.. తర్వాత కాంగ్రెస్ గెలిచినట్లు ప్రకటించారు. ఒక్క మహబూబాబాద్ జిల్లాలోనే కాదు, దాదాపు అన్ని జిల్లాల్లో ఇలాంటివి జరిగాయి. కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా బీఆర్ఎస్ మంచి ఫలితాలు రాబట్టిందంటే ప్రజల్లో మార్పు వచ్చిందని అర్థం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైంది’ అని కేటీఆర్ చెప్పారు.

## గత సర్కార్ రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసింది

నేలకొండపల్లి మండలం అనంతనగర్‌లో రూ.2.25 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శనివారం ఆయన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రారంభించారు. అదే గ్రామంలో రూ.1.75 కోట్లతో నిర్మించనున్న మరో సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతుల కోసం ప్రతి సంవత్సరం రూ.13,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 96 లక్షల పేద కుటుంబాలకు ఒక్కో వ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం మాత్రం ఒక్కో నియోజకవర్గానికి 3,500 చొప్పున మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు కేటాయించిందని వెల్లడించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. రైతులకు భరోసా ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ధనిక రాష్ట్రమైన తెలంగాణను గత పాలకులు దోచుకుని రూ.8 లక్షల కోట్ల అప్పుల భారాన్ని ప్రజలపై మోపారని విమర్శించారు. పేదల ముఖంలో ఆనందం చూడాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభిస్తామని ప్రకటించారు.



# జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న జీవో 252ను సవరించాలి!

**జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్.**
**హక్కుల సాధన కోసం కదం తొక్కిన మేడ్చల్ జర్నలిస్టులు.**
**జీవో 252 ను వ్యతిరేకిస్తూ మేడ్చల్ కలెక్టరేట్ ముందు టీయూడబ్ల్యూజే (హెచ్ 143) ధర్నా.**
**సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం.**
**రెండు కార్డుల విధానాన్ని స్వస్తి పలకాలి.. బొమ్మ అమరేందర్ ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు.**



మేడిపల్లి , (వాయిస్ టుడే న్యూస్) డిసెంబర్ 27 : ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే జీఓ నెం.252ను తక్షణమే సవరించాలని టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్యవర్గ బృందం బొమ్మ అమరేందర్ ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం, టీయూడబ్ల్యూజే (%ఖఔజీ- n%-143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మేడ్చల్ జిల్లా జర్నలిస్టులతో కలిసి ఆందోళన ధర్నా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని, కుత్బుల్లాపూర్ కూకట్పల్లి,మల్కాజ్గిరి మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అక్రిడిటెషన్ కార్డులకోత విధించే జీవోలను, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తూ 252 జీవో తీసుకురావడం శోచనీయమన్నారు. లోప భూయిష్టమైన ఈ జీవో వల్ల మేడ్చల్ జిల్లా పరిధిలోని నియోజకవర్గ కేంద్రాల్లో, లక్ష జనాభా దాటిన పట్టణాల్లో అక్రిడేషన్ కార్డులకు కోత పడుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటికీ సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదన్నారు. కొత్త జీవో వల్ల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అనేకమంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటెషన్ కార్డులు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించాలని, జీవో 252 జర్నలిస్టుల జీవితాలకు గొడ్డలి పెట్టులాంటిదనీ, దీని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. పాత జీవో 239 యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్ కు సంబంధించిన స్పష్టమైన గైడ్ లైన్స్ ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా బొమ్మ అమరేందర్, ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు కోరారు. ధర్నా అనంతరం జర్నలిస్టు సమస్యలపై మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. అక్రిడిటెషన్ కార్డులతో పాటు జర్నలిస్టుల సమస్యలపై, రాష్ట్ర ప్రభుత్వానికి, మా సమస్యలను పరిష్కరించమని, మీ ద్వారా ప్రభుత్వానికి తెలుపవలసిందిగా వారు కోరారు. మేడ్చల్ జిల్లా జర్నలిస్టులను దృష్టిలో పెట్టుకుని అక్రిడేషన్ల కార్డులను కోత విధించవద్దని కోరగా అదన కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల నివాస స్థలాల విషయంలోనూ సాధ్యాసాధ్యాలను కలెక్టర్ కలెక్టర్ తో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని అదనపు కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు శివాజీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు సుగ్రీవుడు, మేడ్చల్ జిల్లా స్టాపర్స్, మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, రవిచంద్ర (దిశ,) , రామారావు (నమస్తే తెలంగాణ) , హనుమంత రెడ్డి (విజయ క్రాంతి), రచ్చ శ్రీనివాస్ (ఆంధ్రప్రభ),, భరత్ కళ్యాణ్ (జనం సాక్షి), కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సుధీర్ మంకాల, కృష్ణారెడ్డి, కూకట్పల్లి అధ్యక్ష కార్యదర్శులు యాకయ్య నాగరాజు మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, బండారి జార్జ్ విల్సన్, గిరి గౌడ్ కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి కిరణ్ కుమార్ రావు, జవహర్ నగర్ ప్రెస్ క్లబ్ కీసర ప్రెస్ క్లబ్, మేడ్చల్ ప్రెస్ క్లబ్, షామీర్పేట్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ నేత, అల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుక్క రవి అల్వాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుక్క రవి, మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, సోమయ్య నాగభూషణ చారి,నవీన్ కుమార్, కిషోర్,రఘు సోల్లెటి,రామబ్రమ్మం,బుచ్చిరెడ్డి,శ్రీధర్,మల్లేష్, ప్రకాష్, మల్కాజ్గిరి పార్లమెంట్ అధ్యక్షులు మురళి యాదవ్, జిల్లా నియోజకవర్గ నాయకులు, వెంకట నాయుడు,అక్కల రాజు గౌడ్, పాండుగౌడ్ నమస్తే తెలంగాణ బాపు కొలిపాక వెంకట్, బాన్సువాడ వెంకట్ ఎర్రోళ్ల బాబు, ఎర్రోళ్ల కృష్ణ, ఎర్రం పెంటయ్య, వీరేడ్ శివకుమార్, పిట్ల శివకుమార్, పక్కనే పాండురంగం, బిక్షపతి, యాకూబ్, శ్రీనివాస్, ప్రసాద్, రామకృష్ణ, బబ్బి కాంత్, జవహర్ నగర్ నాయకులు, గుమ్మడి వెల్లి సత్యనారాయణ, పోరండ్ల యాదగిరి, పెద్ది రమేష్,తుని రమేష్ చారి, తుటి శ్రీనివాస్ వెంకటకృష్ణ, లక్ష్మణ్, మధు, ప్రశాంత్ నరేష్ చారి, రాము పురేందర్ శ్రీధర్, పందిరి శ్రీనివాసులు, కిట్టు వంశీ, రాజు రాజేందర్ కుమార్, నాగేందర్ అబ్దుల్, మల్లేష్ నర్ర శ్రీనివాసరెడ్డి శివకుమార్, సందీప్ శ్రీనివాస్, కనకయ్య, వెంకట్ కుమారస్వామి, నరేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన పటాన్‌చెరు బీఆర్ఎస్ నేతలు వార్డు డీలిమిటేషన్‌పై వినతి



పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆధర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆధర్శ్ రెడ్డి , తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి , పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి జీహెచ్ఎంసీ వార్డు డీలిమిటేషన్ కారణంగా ఉత్పన్నమవుతున్న సమస్యలపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల ఇబ్బందులను వివరిస్తూ మూడు ముఖ్య వినతిపత్రాలను పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ తరఫున అధికారికంగా కమిషనర్‌కు సమర్పించారు. ప్రస్తుతం ఉన్న అమీన్‌పూర్ సర్కిల్ పేరును సరిపడా మౌలిక వసతులతో పాటు ప్రధాన రహదారిపై ఉన్న, సులభంగా చేరుకునే రామచంద్రపురం సర్కిల్‌గా మార్చాలని కోరారు. అక్కడ ఉన్న ఎంపీడీఓ (MPDO) కార్యాలయంలో తగిన స్థలం కూడా అందుబాటులో ఉందని, ముఖ్యంగా డివిజన్‌లోని వృద్ధులకు అమీన్‌పూర్‌కు వెళ్లడం చాలా కష్టంగా మారనుంది అని వివరించారు.

అలాగే భౌగోళికంగా తెల్లాపూర్‌కు సమీపంలో ఉన్న వేలిమల గ్రామాన్ని పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా తెల్లాపూర్ డివిజన్ పరిధిలోకి తీసుకురావాలని వినతిచేశారు. గతంలో తెల్లాపూర్ మున్సిపాలిటీలో భాగంగా ఉన్న విద్యుత్‌నగర్ కాలనీ ప్రస్తుతం తెల్లాపూర్, భారతి నగర్ డివిజన్లుగా విడిపోయి ఉండటంతో పరిపాలనా మరియు మౌలిక సదుపాయాల సమస్యలు తలెత్తుతున్నాయని, కావున మొత్తం విద్యుత్‌నగర్ కాలనీని తెల్లాపూర్ డివిజన్‌లో చేర్చాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ తొంట ఆంజయ్య, కుమార్ గౌడ్, తెల్లాపూర్ కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్, బీఆర్ఎస్‌వీ కోఆర్డినేటర్ చిన్నా , శ్రీకాంత్ రెడ్డి, అప్పల భాస్కర్,తదితరులు పాల్గొన్నారు. ఈ వినతులపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సంబంధిత అధికారులతో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## త్వరలో కేంద్ర ప్రభుత్వ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా భారీ నిరసన సభ

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 4 కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా త్వరలో పటాన్చెరు కేంద్రంగా భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన కార్మికుల సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక రంగానికి వెన్నుముకగా నిలుస్తున్న కార్మిక రంగానికి వెన్నుపోటు పొడుస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా నూతనంగా నాలుగు కార్మిక చట్టాలను తీసుకొని రావడం దుర్మార్గం అన్నారు. ప్రధానంగా పారిశ్రామిక సంబంధాల కోడ్‌లోని నిబంధనల వల్ల ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని, పెద్దసంస్థల్లో కూడా ప్రభుత్వ అనుమతి లేకుండా ఉద్యోగులను తొలగించే అవకాశం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పని గంటలను పెంచే అవకాశం ఉండడం వల్ల కార్మికుల ఆరోగ్యం, కుటుంబ జీవితం ప్రభావితమవుతుందని తెలిపారు. వచ్చే సంవత్సరం నుండి నుంచి దేశవ్యాప్తంగా కార్మికులపై బలవంతంగా రుద్దుతున్న లేబర్ కోడ్‌లు ప్రస్తుత 29 కార్మిక చట్టాల ద్వారా పొందుతున్న కనీస హక్కులను రద్దు కాబోతున్నాయని అన్నారు. న్యాయస్థానాల ద్వారా పొందే హక్కును సైతం నూతన లేబర్ కోడ్స్ నిరాకరిస్తున్నాయని అన్నారు. పాత కార్మిక చట్టాల్లో కనీస వేతనం నిర్ణయించే అంశం కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి అంశంగా ఉందని..నూతన లేబర్ కోడ్‌లలో రాష్ట్రాల హక్కులు తొలగించడం బాధాకరమన్నారు. ఇక నుండి కేంద్రం కనీస వేతనాలు నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న వేతనాలు ఇకపై కేంద్ర ప్రభుత్వ దయా దాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా చెందిన పటాన్చెరు నియోజకవర్గంలో నూతన చట్టాలు కార్మికుల పాలిట ఆశనిపాతంగా మారబోతున్నాయని అన్నారు. నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పటాన్చెరులో నిర్వహించబోయే భారీ నిరసన సభ విజయవంతానికి ప్రతి కార్మికుడు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండా మనోహర్, సీనియర్ కార్మిక నాయకులు నర్రా బిక్షపతి, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించండి

### బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజకు శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి



బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 27 : బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఏ. శైలజ ని పీర్జాదిగూడ మున్సిపల్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి. ఈ సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సమర్థవంతమైన పరిపాలన అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మనిరాం నాయక్, మహ్మద్ మజర్, బర్రె నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వస్య మాతర గోపతి నేచురల్స్ ప్రారంభోత్సవం

**ముఖ్య అతిగా విచ్చేసి ప్రారంభించిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్.**

మేడిపల్లి , వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 27 : మేడ్చల్ నియోజకవర్గం జిహెచ్ఎంసి పరిధిలోని పిర్జాదిగూడ లో గావో విశ్వస్య మాతర, గోపాతే నేచరల్స్ కేంద్రాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్‌గా ఏ. శైలజ బాధ్యతలు స్వీకరణ



బోడుప్పల్ , వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 27 : బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ గా ఎ. శైలజా నేడు భాద్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పీర్జాదిగూడ సర్కిల్, బోడుప్పల్ సర్కిల్ లో విలీనం అవడంతో పీర్జాదిగూడ సర్కిల్ కు సంబందించిన అన్ని ఫైల్స్ డిప్యూటీ కమీషనర్ శ్రీ టి. వి.ఎస్.ఎన్. త్రిలేశ్వర్ రావు, బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ఏ. శైలజ కి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.సి.ఇ. శ్యామ్ సుందర్ రావు, మేనేజర్ ప్రవీణ్ కుమార్, క్రాంతి, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఈలో ఎస్.స్వరాజ్ కు పీహెచ్.డీ.



పటాన్ చెరు(వాయిస్ టుడే న్యూస్): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి ఎస్.స్వరాజ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ ద్వారా ద్రాక్ష సాగులో విప్లవాత్మక మార్పుల'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. అపర్ణ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

డాక్టర్ స్వరాజ్ పరిశోధన, మొక్కల వ్యాధుల ముందస్తు గుర్తింపు, తీవ్రత వర్గీకరణ కోసం అధునాతన ఏఐ ఆధారిత హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ ఫ్రేమ్ వర్కును అందిస్తుందని తెలిపారు. ఆప్టిమైజ్డ్ బ్యాండ్ ఎంపిక, ఫజీ సెగ్మెంటేషన్, ఐవోటీ ఆధారిత వాస్తవ సమయ పర్యవేక్షణతో డీప్ లెర్నింగ్ మోడళ్లను సమగ్రపరచడం ద్వారా, ప్రతిపాదిత వ్యవస్థ వ్యాధి గుర్తింపు, తీవ్రత అంచనాలో అధిక ఖచ్చితత్వాన్ని సాధించడంతో పాటు సకాలంలో పంట రక్షణ, మెరుగైన వ్యవసాయ ఉత్పాదకతకు మద్దతు ఇస్తుందని వివరించారు. ఈ అధ్యయనం అద్భుతమైన పనితీరును ప్రదర్శిస్తోందని, 93 శాతం కంటే ఎక్కువ ఖచ్చితత్వాన్ని సాధిస్తుందని తెలిపారు. మొక్కల వ్యాధి పర్యవేక్షణ కోసం తెలివైన, సమర్థవంతమైన పరిష్కారాలను అందిస్తోందని వెల్లడించారు. డాక్టర్ స్వరాజ్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జీడిమెట్ల నివాసితుల నిరసన - ఫాక్స్ సాగర్ నాలా వంతెన నిర్మాణ రూపకల్పనలో మార్పులు చేయాలని డిమాండ్



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 27(వాయిస్ టుడే): జీడిమెట్ల ప్రాంతంలోని షాపూర్ నగర్ నుంచి జీడిమెట్ల మెయిన్ రోడ్ వరకు ఉన్న పైప్‌లైన్ రోడ్డుపై, ఫాక్స్ సాగర్ సర్‌ప్లస్ నాలా వెంబడి జిహెచ్‌ఎంసి చేపట్టిన ఈపీసీ కాంట్రాక్ట్ ప్రకారం ప్రతిపాదించిన వంతెన నిర్మాణ రూపకల్పనపై స్థానిక నివాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం ఉన్న రోడ్ వెడల్పు ఇప్పటికే 60 అడుగులు ఉండగా, కొత్తగా ప్రతిపాదించిన వంతెనను 50 అడుగుల వెడల్పుతో డబుల్ బ్రిడ్జ్‌గా నిర్మించాల్సిన అవసరం లేదని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. డబుల్ బ్రిడ్జ్‌కు బదులుగా, ఒకే 50 అడుగుల వెడల్పుతో నేరుగా (స్ట్రైట్ అలైన్‌మెంట్‌లో) వంతెన నిర్మిస్తే సరిపోతుందని వారు సూచిస్తున్నారు. ప్రస్తుత రూపకల్పన వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాస గృహాలు మరియు ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అలాగే, ప్రతిపాదిత డిజైన్‌లో సర్వీస్ రోడ్డును కేవలం 4.5 మీటర్ల వెడల్పుకు పరిమితం చేయడం వల్ల సురక్షితమైన ద్విమార్గ వాహన రాకపోకలకు అవరోధం ఏర్పడుతుందని నివాసితులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఫైర్ ట్రక్కులు, అంబులెన్సులు, స్కూల్ బస్సులు వంటి అత్యవసర సేవల వాహనాలు వెళ్లడం అత్యంత కష్టతరంగా మారుతుందని వారు హెచ్చరిస్తున్నారు.

ఇలాంటి స్టీల్ గిర్డర్ బ్రిడ్జ్ నిర్మాణం వల్ల ప్రజాధనం వృధా కావడమే కాకుండా, శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం పెరిగి స్థానిక పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం కలుగుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. ఫాక్స్ సాగర్ నాలా దిగువన సుచిత్ర జంక్షన్ వద్ద ఉన్న విధంగా, ఇక్కడ కూడా గ్రౌండ్ లెవల్ వద్ద సరళమైన వంతెనను నిర్మించి రాకపోకలకు ఆటంకం లేకుండా చూడాలని వారు కోరుతున్నారు. ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 600 అపార్ట్‌మెంట్ కుటుంబాల భద్రతతో పాటు, చుట్టుపక్కల ఉన్న చిన్న వ్యాపారాల జీవనాధారాన్ని దృష్టిలో ఉంచుకుని, జిహెచ్‌ఎంసి అధికారులు వెంటనే స్పందించి ప్రభావిత నివాసితులతో బహిరంగ సభ నిర్వహించాలని, ప్రజాభిప్రాయం సేకరించిన తర్వాతే వంతెన నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ అంశంపై స్పందించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ లి మరియు లిబీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి సంఘటనా స్థలాన్ని స్వయంగా పరిశీలించి, వంతెన ప్రస్తుత రూపకల్పన వల్ల స్థానిక ప్రజలకు కలిగే ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకొని, నివాసితుల అభ్యంతరాలు మరియు సూచనలను శ్రద్ధగా వినడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి, గిరివర్ధన్ రెడ్డి,కార్పొరేటర్ రావుల శేషగిరి,మాజీ కార్యవర్గ సభ్యులు ఎం.ఎస్.వాసు,జిల్లా ఉపాధ్యక్షులు గరిగే శేఖర్ ముదిరాజ్,సాయి ప్రతాప్,జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు విజయందర్ రెడ్డి,సతీష్ చక్రవర్తి,అరవింద్,సతీష్ గౌడ్,ఎశ్వంత్,శ్రవణ్ బోస్,శ్యామ్ కిరణ్ రెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

### రూ.1 కోటి 25 లక్షలతో ఉప్పల్ న్యూ భారత నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణం

ఉప్పల్( వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి , పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సూర్యనగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో కోటి 25లక్షల తో సీసీ రోడ్ల నిర్మాణం పనులను ఏఈ రాజ్ కుమార్ మరియు కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. తొందరలోనే న్యూ భారత నగర్ కాలనీ లో సీసీ రోడ్ల నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పూస మల్లేశంగారు,వైస్ ప్రెసిడెంట్ మెట్టు కనక రెడ్డి,బండి మల్లారెడ్డిగారు ,సల్లా ప్రభాకర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ కప్పరి యెల్లేష్ కుమార్ ,గుడి కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు వేముల దుర్గారెడ్డి, సుగామంచి చౌడమ్మా, గుండ్లపల్లి మాలతి,తుంగ వెంకటమ్మ, అన్నపురెడ్డి వెంకటరెడ్డి పంగ నరసింహారెడ్డి,దోమకొండ నర్సింలు, పూల లీగం, సల్ల ప్రభాకర్ రెడ్డి,, రవి యాదవ్ మీశ్రీ లాల్ గొందే, కే వెంకట సుబ్బారావు, న్యూ భరత్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## బి సి సంగం గ్రేటర్ ఉపాధ్యషులుగా లవకుమార్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 27(వాయిస్ టుడే) : జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. క్రిష్టయ్య ఆధ్వర్యంలో జిహెచ్‌ఎంసి ఉపాధ్యక్షుడిగా లవకుమార్ ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా లవ కుమార్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య కు కృతజ్ఞతలు తెలిపారు ఎల్లప్పుడూ బీసీ వర్గాలుకు అందర్నీ ఏకాదటిగా ముందుకు నడిపిస్తాను అని నాపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యత ఇచ్చినందుకు మరోసారి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గవ్వల భరత్ కుమార్ రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్ కుమార్ వీఆర్వో రాష్ట్ర ప్రెసిడెంట్, ప్రీతం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, నీలం వెంకటేష్, మార్కా రమేష్ కుమార్ యాదవ్ గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షుడు, మహేష్, సురేంద్ర, రాఘవేంద్ర, ప్రతాప్, సురేష్, లక్ష్మణ్ మరియు సంఘం నేతలు పాల్గొన్నారు.



## శ్రీ సత్యనారాయణ స్వామి లక్ష్మీ దేవస్థానం 29వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 27(వాయిస్ టుడే): ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ దేవాలయం చాలా ప్రసిద్ధి చెందినదని, సత్యనారాయణ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సత్యనారాయణ స్వామి దయ వల్ల సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, మరియు ఆలయ ధర్మకర్త గణేష్ సింగ్, సురేందర్ సింగ్, రాం నారాయణ, సుబ్బారాయుడు, వెంకట సుబ్బయ్య, యాదగిరి, రాజు పంతులు మరియు ఆలయ కమిటీ వారు భక్తులు పాల్గొన్నారు.



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. సుప్రీం కోర్టు అడ్వకేట్ వేముల అశోక్,సెంట్రల్ గవర్నమెంట్ సీనియర్ ప్యానెల్ కౌన్సిల్‌గా నియమితులయిన సందర్భంగా హైదరాబాద్ హై కోర్ట్‌లో సన్మానించిన హై కోర్టు అడ్వకేట్ వందన పడకంటి తదితరులు పాల్గొన్నారు.

- యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి)



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 27(వాయిస్ టుడే): 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి చింతల్ మెయిన్ రోడ్ లో రిచ్ టవర్స్ వద్ద శ్రీ వీర మణికంఠ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిర%శీ% మరియు రక్తదాన శిబిర కార్యక్రమం లో పాల్గొని రక్తదాన శిబిర కార్యక్రమం లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ అందజేసి తదుపరి అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి బ్యాంక్ కాలనీ లో సంతోష్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహొూత్సవ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.



భువనగిరి పార్లమెంటు సభ్యులు గౌరవ చామల కిరణ్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని ఎంపీ క్యాంప్ ఆఫీసులో ఉత్తమ పార్లమెంటరీ సభ్యులుగా పేరుపొందినందుకు, ముత్తిరెడ్డిగూడెం రైల్వే బ్రిడ్జి మంజూరు చేయించినందుకు టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య.. శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతనక్ ప్రమోద్ కుమార్, అక్తర్, పిట్టల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

- యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి)

## అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించండి

### ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

- ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):-తెలంగాణ ప్రభుత్వం మీడియా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల జారీ కోసం జారీ చేసిన జీవో 252 ను సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ ప్రతినిధి వర్గం శనివారం సమాచార భవన్ లో రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంకను కలసి 252 జీవో లో తీసుకు రావలసిన మార్పులను సూచించింది. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, కో- కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయకుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడి బాపురావులతో పాటు నాయకులు రఘురాం, పద్మనాభరావు తదితరులు కమీషనర్ తో సుదీర్ఘ చర్చలు జరిపారు. అక్రిడిటేషన్ల జీవోకు తగిన సూచనలు చేస్తూ మార్పులు సూచించాల్సిందిగా ఫెడరేషన్ ప్రతినిధి వర్గానికి కమిషనర్ సూచించారు. డెస్క్ జర్నలిస్టులకు, రిపోర్టర్లకు వేర్వేరు రకాల కార్డులు జారీ చేయడం పట్ల ఫెడరేషన్ ప్రతినిధి వర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది.అదే విధంగా వార, పక్ష,మాస దినపత్రికల అర్హతకు సంబంధించి జారీ చేసిన నిబంధనలో మార్పులు తీసుకురావాలని కోరారు. వార పత్రికలకు కనీసం 45 సంచికలు పక్షపత్రికలకు కనీసం 22 సంచికలు, మాసపత్రికలకు కనీసం 11 సంచికలు సమర్పించాలన్న నిబంధనను తొలగించాలని కోరారు. ఈ విధానం పెట్టుబడిదారులకు మాత్రమే ఉపయోగపడుతుందని, న్యాయమైన జర్నలిస్టులను తొలి దశలోనే వృత్తికి దూరం చేసేందుకు ఈ జీవో తోడ్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దినపత్రికలు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(పీఆర్ జీఐ) నుండి సర్టిఫికెట్ దాఖలు చేయాలనే నిబంధన చేర్చడం పట్ల అభ్యంతరం తెలిపారు. కేబుల్ చానళ్ళకు విధించిన కఠినమైన నిబంధనను సడలించాలని సూచించారు. జీవో 252 పాత్రికేయులపై సెన్సార్షిప్ విధించినట్లుగా ఉందని వారు పేర్కోన్నారు.

## తల్లిదండ్రులను గౌరవించడమే నిజమైన సంస్కారం

### - సీనియర్ జర్నలిస్ట్ రాహుల్ ప్రదీప్



కూకట్ పల్లి, డిసెంబర్ 27(వాయిస్ టుడే) తల్లిదండ్రులను గౌరవిస్తూ వారిని మన సొంత పిల్లల మాదిరిగా చూసుకోవాలని, రాబోయే తరాలకు మనమే ఆదర్శంగా నిలవాలని సీనియర్ జర్నలిస్ట్ రాహుల్ ప్రదీప్ అన్నారు. కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలో తమ తల్లిదండ్రులు దాసరి శ్రీనివాసరావు, ప్రసన్నల జ్ఞాపకార్థం ప్రతి శనివారం అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సేవా కార్యక్రమం నేటితో 28వ వారానికి చేరుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అమ్మానాన్నల పేరుతో ప్రతి వారం దాదాపు వెయ్యి మందికి అన్నదానం చేస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులే మనకు ప్రత్యక్ష దైవమని, వారికి ఎలాంటి కష్టం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా మానవత్వం, సేవాభావం, కుటుంబ విలువలు మరింత బలపడుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.



## సికిందర్ నగర్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...(వాయిస్ టుడే ప్రతినిధి ):- మూట కొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.సికిందర్ నగర్ లోని తిరుకుటుంబ మహొూత్సవంలో పాల్గోని క్రిస్టియన్ సోదరీ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



# జర్నలిస్టులకు పలు వసతులు కల్పించండి

## జర్నలిస్టు సంఘాల (జేఏసీ) ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన ప్రసార సాధనాలలో పనిచేసే వారందరికీ అక్రెడిటేషన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, ఉచిత విద్య, వైద్యంతో పాటు జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్, 60 ఏళ్ళు పై బడిన వారందరికీ పెన్షన్ పథకం, ఉచిత బస్ ప్రయాణం ఏర్పాటు చేయాలని, సుమారు 40 వేల మంది జర్నలిస్టులతో 'మహా జాతర' నిర్వహించాలని, ఆ కార్యక్రమానికిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆహ్వానించి, జర్నలిస్టులు ఇద్దరి వ్యక్తుల చేతుల్లో కీలుబొమ్మలం కాదంటూ.. సభ ఘనంగా నిర్వహిచాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా 48 సంఘాలు పాల్గొన్నాయి. ఈ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన పాశం యాదగిరి మాట్లాడుతూ.. సోషల్ మీడియాను బ్యాన్ చేయాలనే అంతర్గత ఉద్దేశంతో ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని, అందులో భాగంగా అక్రెడిటేషన్ నాటకానికి తెర లేపిందని, జివో 252ను వెంటనే తప్పులన్నంటినీ సరి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధ్యక్షోపన్యాసం చేసిన మామిడి సోమయ్య మాట్లాడుతూ... గత పాతేకేళ్ళ క్రితం ఉన్న సమస్యలే నేటికీ ఉన్నాయని, సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఈ కాలంలో అసలు సమస్యలే లేకుండా ప్రభుత్వం ముందుకు వెళ్ళాలని ఆయన కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.కోటేశ్వర్ రావు మాట్లాడుతూ... ఈ ప్రభుత్వ ఏర్పాటులి కేబుల్ టీవీ, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా పాత్ర మరువలేనిదని, గతంలో జర్నలిస్టుల వ్యతిరేకంగా ఉన్న అన్ని జీవోలను అంచెలంచెలుగా ఢిల్లీలో ధర్నాలు చేసి వాటిని రద్దు చేయించామని, ఇప్పుడు జరుగుతున్న అక్రెడిటేషన్ రాద్దాంతాలకు వెంటనే ఆపు చేయాలని, సమస్యని సామరస్య





పూర్వకంగా పరిష్కారించాలని ఆయన అన్నారు.

ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ తమ చేతుల్లో ఉన్నారని చెప్పుకొని పదవులు పొందుతున్నారని, వీళ్ళ అవకాశ వాద రాజకీయాల కారణంగా ప్రభుత్వం కళ్ళు కప్పి పబ్బం గడుపుకుంటున్నారని, పాతికేళ్ళుగా ఏం చేయలేక, ఎవరు అధికారంలో ఉంటే వారికి భజన చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని, జర్నలిస్టుల మహా జాతరతో వాళ్ళ బతుకు బయట పెడతామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పులిపలుపుల ఆనందం, కె.కరుణాకర్, వెంకటరత్నం, కోలా శ్రీనివాస్,కన్నూరి రాజు, పడాల వంశీ, ఖమ్మంపాటి సాయి చందర్ గౌడ్, ఆర్. శ్రీనివాస్ గౌడ్, కందుకూరి యాదగిరి, బి.రమేష్ కుమార్, ఎం. శ్రావణ్ కుమార్, బందేల రాజశేఖర్, కొండా శ్రీనివాస్, తన్నీరు శ్రీనివాస్, ఏఐడబ్ల్యూజెఏ ప్రతినిధులు సిహెచ్.వెంకటేశ్వర్లు, పురుషోత్తం, రాజు నరసింహ, డివిఐన్. ప్రసాద్, టిజేఎస్ఎస్ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్, బాపట్ల కృష్ణమోహన్, మహిళా కోఆర్డినేషన్ మమతారెడ్డి, భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజనర్సింహ, సి. హెచ్.శ్రీధర్, ఎం.పురుషోత్తం, డా.కే.అంజిరెడ్డి, పి.సుధాకర్ గౌడ్, వి.నరేష్, పి.అశోక్ గౌడ్, నీలం బాలరాజ్, కే.రవీందర్ గౌడ్, సత్యం రాంపల్లి, వెంకట యోగి రఘురాం, మహేష్ కుమార్, సంతోష్ కుమార్, బి.ఎన్.చారి, రాజు, రియాజ్, ఎం.డి.కరీం,సవల్కేర్ శ్రీధర్, మెడిశెట్టి వెంకటేశ్వర్, ఎస్.శ్రీనివాస్ రావు, ప్రమోద్ కుమార్, జె.బాలకృష్ణ, నరేష్ బుచ్చి రెడ్డి, ఎస్.శివప్రసాద్ గౌడ్,లక్ష్వుద్దీన్, శోభన్ బాబు, వేణుగోపాల్ , ఆర్.వి.ఎల్.ఎన్.ప్రసాద్, దారం జగన్నాథం రెడ్డి, అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నంబి పర్వతాలు, సి. హెచ్.శ్రీనివాస్, రావికంటి శ్రీనివాస్, కె.బాపురావు, వివిధ జిల్లాల ప్రతినిధులు, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

### జర్నలిస్టు సంఘాల జేఏసీ ఏర్పాటు సభ్యులు

కన్వీనర్లుగా మామిడి సోమయ్య, కే.కోటేశ్వర్ రావు, అనంచిన్ని వెంకటేశ్వరరావు, పులిపలుపుల ఆనందం, రావికంటి శ్రీనివాస్, మమతా రెడ్డి, బైసా సంగీత. కో-కన్వీనర్లుగా శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, కందుకూరి యాదగిరి, సత్యం గౌడ్, లాయఖుద్దీన్, పురుషోత్తం , చింతకాయల వెంకటేశ్వర్లు, రాజనర్సింహ, డి.ఎల.ప్రసాద్ లతో పాటు పలువురు కో- ఆర్డినేటర్లతో జాయింట్ యాక్షన్ కమిటీ ఈ సందర్భంగా ఏర్పడింది.

## పటాన్‌చెరు జాతీయ రహదారి మూడు లేన్ పనుల్లో తీవ్ర నాసిరక పనితనం

### - ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంట్రాక్టర్లను ప్రశ్నిస్తున్న మాద్రి పృథ్వీరాజ్



పటాన్ చెరు : పటాన్‌చెరు పట్టణ పరిధిలో మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి మూడు లైన్ల విస్తరణ పనుల్లో తీవ్రమైన నాసిరకం పనులు జరుగుతున్నాయని BRS పార్టీ నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్, మాద్రి పృథ్వీరాజ్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ రహదారి నిర్మాణ పనులను చేపడుతున్న RKC ఇన్ఫ్రా బిల్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కాంట్రాక్టర్, గతంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లేవనెత్తిన సూచనలు, హెచ్చరికలను పూర్తిగా పట్టించుకోకుండా మళ్లీ అదే అలసత్వంతో నాసిరకం పనులు కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. ఈరోజు శ్రీరామ్ నగర్ కాలనీ సమీపంలో రహదారి పక్కన వర్షపు నీటి పారుదల కోసం నిర్మించిన కాలువపై వేసిన స్లాబు కేవలం సుమారు 4అంగుళాల మందంతో ఉన్న కూడా, ఒక చిన్న వాహనం వెళ్లగానే కూలిపోవడం కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి ప్రత్యక్ష ఉదాహరణగా పేర్కొన్నారు. ఇది కేవలం నిర్మాణ లోపమే కాకుండా, ప్రజల ప్రాణాలకు నేరుగా ముప్పు కలిగించే ప్రమాదకర పరిస్థితి అని తెలిపారు.

### భారత జాతీయ రహదారి అథారిటీ (NHAI) నిబంధనల ప్రకారం..

డ్రైనేజ్ స్లాబులు నిర్దిష్ట లోడ్ కెపాసిటీతో తగిన మందం, నాణ్యత ప్రమాణాలతో టెక్నికల్ ఇన్స్పెక్షన్ అనంతరం మాత్రమే నిర్మించాల్సి ఉండగా ఈ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ పనులు చేయడం అత్యంత ఆందోళనకరమని మాద్రి పృథ్వీరాజ్ తెలిపారు.

ఈ ఘటనను గమనించిన BRS పార్టీ నాయకులు సంఘటనా స్థలాన్ని సందర్శించి, అక్కడ ఉన్న ఇన్‌చార్జ్ అమోల్ ని ప్రశ్నిస్తూ ఇలాంటి నాసిరకం పనులు కొనసాగితే ప్రజల ప్రాణాలు పోవడం ఖాయమని. వెంటనే లోపాలను సరిదిద్దకపోతే ప్రజా వ్యతిరేకత తప్పదని అవసరమైతే పనులు నిలిపివేసి, పట్టణ ప్రజలమంతా కలిసి ధర్నా కార్యక్రమాలు చేపడతామని స్పష్టమైన హెచ్చరికలు చేశారు. జాతీయ రహదారి వంటి అత్యంత కీలక మౌలిక వసతుల నిర్మాణంలో కాంట్రాక్టర్ అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నాణ్యత ప్రమాణాలు పాటించే వరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని మాద్రి పృథ్వీరాజ్ స్పష్టం చేశారు.



## వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలను దిగజారుస్తున్నారు

### అటల్ బిహరి వాజ్ పేయిని స్ఫూర్తిగా తీసుకోవాలి

### కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 27: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలను దిగజారుస్తున్నారని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి విమర్శించారు. ఆయా పార్టీల నేతలు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న దూషణలతో ప్రజలు సిగ్గుతో తలదించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఆటల్ బిహరి వాజ్ పేయ్ 101వ జయంతి సందర్భంగా కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నింబోలిఅడ్డలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జీహెచ్ఎంసీ స్వీపర్స్ కు చీరలు, పండ్లు, బట్టలను కేంద్రమంత్రి పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ హితం కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు వాజ్పేయి అని కొనియాడారు. దేశ భద్రతకు పెద్ద పీఠ వేశారని గుర్తు చేశారు. విమర్శలకు తావు లేకుండా అందరి మన్ననలు పొందిన గొప్ప నాయకుడు వాజ్ పేయి అని అన్నారు. నేటి రాజకీయ పార్టీల నేతలు వాజ్పేయి ప్రసంగాలు వినాలని సూచించారు. వాజ్ పేయిని స్పూర్తిగా తీసుకుని రాజకీయ నేతలు ముందుకు వెళ్లాలని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతల దూషణలను మేధావి వర్గం ఖండించాలని అన్నారు. అలాంటి నాయకులను రాజకీయాల నుంచి బహిష్కరించాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్, ఎ. అజయ్ కుమార్, ఎ.సూర్యప్రకాష్ సింగ్, సి. నందకిషోర్ యాదవ్, సి. వినోద్ యాదవ్, సుభాష్ పటేల్, శీర్ సాగర్, అరవింద్, హజారి బాబు, వాసు, దిలీప్, బి.బీమ్ రాజ్, ఆర్.సంతోష్. శ్రీకాంత్, ఎస్.రవియాదవ్, మల్లికార్జున్, లక్ష్మణ్, నందు, దీపక్, పంకజ్, రాజ్కుమార్, రాము, లావణ్య, శాంతాబాయి. సారిక, వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



## తార్నాకా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు శాశ్వత భూమి కేటాయించాలి

### హైదరాబాద్ కలెక్టర్‌కు డిప్యూటీ మేయర్ వినతి...



హైదరాబాద్, డిసెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): తార్నాకాలోని విజయ డెయిరీ కార్పొరేషన్ ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమస్య పై గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరీ చందన దాసరి ను ఆమె కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. విజయ డెయిరీ కార్పొరేషన్ పాఠశాల ఖాళీ చేయాలంటూ నోటీసు జారీ చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొందని డిప్యూటీ మేయర్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పాఠశాల చింతల్ బస్తీ, ఎర్రకుంట, బాబా నగర్, హనుమాన్ నగర్, గోకుల్ నగర్ బస్తీ, ఆర్య వాటిక వంటి పరిసర ప్రాంతాల్లోని ఆర్థికంగా బలహీన వర్గాల పిల్లలకు ఏకైక విద్యా కేంద్రంగా ఉందని తెలిపారు. పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడిందని, చిన్న గదులు, మౌలిక వసతుల లేమి, పరిశుభ్రత లోపంతో పాటు పాము ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని వివరించారు. ఈ పరిస్థితుల కారణంగా విద్యార్థుల సంఖ్య 450 నుంచి 100కు తగ్గిందని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం మధ్యలో పాఠశాల ఖాళీ చేయడం విద్యార్థుల చదువుకు తీవ్ర అంతరాయం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రస్తుత భవనానికి గడువు పొడిగించడం తో పాటు, తార్నాకాలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి శాశ్వత భూమి కేటాయించాలని కలెక్టర్ ను డిప్యూటీ మేయర్ కోరారు. ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.



## రానున్న ఎన్నికల్లో వడ్డెరలు భారీగా విజయం సాధిస్తారు

### తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలు మల్లు...

సికింద్రాబాద్, డిసెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికల్లో వడ్డెర నాయకులు భారీ సంఖ్యలో విజయం సాధిస్తారని తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలు మల్లు తెలిపారు. తెలంగాణ వడ్డెర సంఘం చారిటీ బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణలోని 31 జిల్లాల నుంచి నూతనంగా గెలుపొందిన 94 మంది సర్పంచులు 47 మంది ఉపసర్పంచుల ను శనివారం బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలు మల్లు శాలువాతో ఘనంగా సత్కరించి సంఘం పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామపంచాయతీ ఎన్నికల్లో వడ్డెరలు అధిక సంఖ్యలో విజయం సాధించి వడ్డెర సత్తా చాటారని అన్నారు. రానున్న ఎంపిటిసి జడ్పిటిసి జిహెచ్ఎంసి మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలు ఏదైనా వడ్డెర సామాజిక వర్గం నుండి భారీగా విజయం సాధించడం జరుగుతుందన్నారు. వడ్డరుల హక్కుల సాధనకై నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్, రాష్ట్ర వైస్ చైర్మన్ బోదాసు నరసింహ, కోశాధికారి గుర్రం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం, మల్లేష్, శివరాత్రి బిక్షం, పల్లపు దుర్గయ్య, రాష్ట్ర కార్యదర్శులు సంపంగి రామకృష్ణ ,ఉపేందర్, ముద్దంగుల చెన్నయ్య, కమిటీ సభ్యులు పిట్ల కథలు, వేణు కుమార్ కొడిదల శ్రీను, తదితర నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాముఖ్యత కల్పిస్తాం...

### సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్...

సికింద్రాబాద్, డిసెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాముఖ్యత కల్పిస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సితఫలమండీ మునిసిపల్ డివిజన్ పరిధిలో సుమారు రూ.75 లక్షల విలువజేసే అభివృద్ధి పనులను పద్మారావు గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అగ్ర భాగంలో నిలిపిన ఘనత తమదే నని అన్నారు.ఇందిరా నగర్ కాలనీ రోడ్ నెంబరు 2 లో రూ.32.5 లక్షల ఖర్చుతో సివరేజ్ పనులు, జై భవాని టెంపుల్ లైన్, దేడ్ లాక్ బిల్డింగ్ ప్రాంతాల్లో డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి రూ.1.60 లక్షల ఖర్చుతో సివరేజ్ పనులు ప్రారంభం, గుడ్ విల్ కేఫ్ మెయిన్ రోడ్ లో సివరేజ్ ఇబ్బందులు నివారించేందుకు రూ.3.40 లక్షల ఖర్చుతో సివరేజ్ లైన్ ఎక్స్టెన్షన్ పనులు, జై భవాని మాత గల్లీలో సుమారుగా రూ. 20 లక్షల ఖర్చుతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ఈ సందర్భంగా ప్రారంభించారు. అదే విధంగా మేడిబావి శాఖా గ్రౌండ్ లో రూ.20 లక్షల ఖర్చుతో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. వెంటనే ఓపెన్ జిమ్ సామగ్రిని ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ సామల హేమ, జలమండలి, జీ.హెచ్.ఎం.సీ. అధికారులు విద్యాసాగర్, కుశాల్, కౌశిక్, శ్రీకాంత్, సమన్వయకర్త రాజ సుందర్ తదితరులతో పాటు నేతలు పాల్గొన్నారు.



## హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా భూరం శంకర్ నామినేషన్

హైదరాబాద్,డిసెంబర్ 27: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా అడ్వొకేట్ భూరం శంకర్ శనివారం బార్ కౌన్సిల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. బార్ కౌన్సిల్ కార్యదర్శి వి. నాగ లక్ష్మీ కి తన నామినేషన్ పత్రాలను ఆయన అందజేశారు. బార్ కౌన్సిల్ ఎన్నికలు జనవరి 30వ తేదీన జరుగనున్నాయి. ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. భూరం శంకర్ గత ఎన్నికలలో బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేసి విజయం సాధించారు. హైదరాబాద్ సిటి సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా, అడ్వకేట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శిగా, అధ్యక్షులుగా న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేశారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన మాన్ ఫోర్ట్ విద్యార్థి

### అభినందించిన పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు



కాజీపేట, వాయిస్ టుడే:: కాజీపేట ఫాతిమా నగర్ లోని మాన్ ఫోర్ట్ సీబీఎస్సీ పాఠశాలకు చెందిన ఆరవ తరగతి విద్యార్థి ఎడ్ల వినీల్ రాజ్ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ గోపు విన్సెంట్ రెడ్డి వినీల్ రాజ్ ను అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఎంపిక ప్రక్రియలో పాల్గొన్న వినిల్ రాజ్ తన ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో జాతీయ స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థి వినిల్ రాజ్ ను అభినందించిన వారిలో పాఠశాల పిఈటి లు ఆంటోనీ, ప్రశాంత్, సునీల, ఇతర ఉపాధ్యాయులు, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి ఉన్నారు.



## సామాన్యుల భూములపై కబ్జాకోరుల కన్ను

**- గొర్రెగుంట, ఏనుమాముల శివారు సర్వేనెంబర్ 156/బి/1, 195/హెచ్ 5,30 గుంటల భూమి కాజేసేందుకు పన్నాగాం**

**- రాజకీయ అండ దండలతో రెచ్చిపోతున్నారని బాధితుల ఆవేదన.**

**-తమకు న్యాయం భాధితుల చేయాలని వేడుకోలు**

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 27: లక్షల రూపాయలు పెట్టుకొని నిర్మించుకున్న ఇల్లులను,కొనుక్కున్న భూములను రాత్రికి రాత్రి కూలగొట్టడంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం గొర్రెకుంట ఏనుమాముల శివారులోని సర్వేనెంబర్ 156/బి/1, 195/హెచ్ లో 5,30 గుంటల భూమి కాజేసేందుకు పక్కా స్కెచ్ తో రాజకీయ అండ దండలతో సుల్తానా రమేష్, తిరుపతి రెడ్డి, నల్ల మహాత్మ అనే ముగ్గురు గురువారం రాత్రి జెసిబి ల ను తీసుకువచ్చి ఆ భూమిలో ఉన్న గృహాలను కాంపౌండ్ వాల్ లను దౌర్జన్యంగా కూలగొట్టి తెల్లవారే సారికి రెడ్ టు మిక్స్ తో సలాకులతో నిర్మాణాలు చేపట్టి ఆక్రమించే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న 84 మంది ఫ్లాట్ల యజమానులు లబోదిబోమంటూ అక్కడికి వెళ్లి కబ్జా కోరులను అడ్డుకొని పోలీసులను ఆశ్రయించారు. భూమితో సంబంధంలేని సర్వే నెంబర్ తీసుకొచ్చి 15 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసుకునీ గ్రామపంచాయతీ ద్వారా అన్ని పర్మిషన్లు తీసుకొని కరెంటు, ఇంటి నెంబర్ తో ఉంటున్న ఇల్లులను దౌర్జన్యంగా కూలగొట్టారని, కాంపౌండ్ వాళ్లను జెసిబి లతో గుండాలను తీసుకొచ్చి కూలగొట్టారని బాధితులు ఆరోపించారు. న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించగా ఏనుమాముల, గీసుకొండ పోలీసులు తమ పరిధి కాదని అంటున్నారని తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో తమకు ఆత్మహత్యల శరణ్యం అవుతాయని సిపి ముందు తమ బాధను వెళ్ళబోసుకుంటామని బాధితులు పల్లం రాజు, నరిశెట్టి శ్రీనివాస్ బండి చందర్, యాకయ్య, రామ, లక్ష్మణమూర్తి, జి సుజాత, విజయ శ్రీ, దొంగరి రమేష్ రమాదేవి, అజ్మీర రఘు, రవీందర్, మామిడి శ్యాంసుందర్లు తమ ఆవేదన వెళ్లగక్కారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వాలి

### G .O. 252ను సవరించాలని కలెక్టర్‌కు టీఎస్‌జేయూ (TSJU) వినతి

వరంగల్ ( వాయిస్ టుడే) డిసెంబర్ 23: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ ఎం.ఎస్. నెం.252 లోని లోపాలను వెంటనే సవరించి, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (TSJU) నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకగా కలిసి, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతమున్న జీఓ 252 నిబంధనల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల తో పాటు చిన్న పత్రికలకు కూడా తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిబంధనలను సరళీకృతం చేయాలని కలెక్టర్ ను కోరారు. ఇందుకు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీఓ 252లోని లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ అందేలా చూడటంతో పాటు, చిన్న పత్రికల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో టీఎస్‌జేయు వరంగల్ జిల్లా అధ్యక్షులు కంది మోహన్, ఉపాధ్యక్షులు ఈద శ్రీనాథ్, మీడియా ఇంచార్జ్ అవినాష్, నాయకులు మోహన్ రావు, అశోక్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# జ్ఞానమే అన్నింటికన్నా గొప్పది

### శ్రీ వశిష్ట గౌతమి మహాపిరమిడ్ ధ్యాన శక్తి క్షేత్రంలో మార్చి 13 నుంచి ఉగాది ఉత్సవాలు




హైదరాబాద్, డిసెంబర్ 27: రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కైలాసపురి లోని పత్రీజీ శక్తి స్థల్ లో పత్రీజీ ధ్యాన మహాయాగం వేడుకలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. తూర్పు గోదావరి జిల్లా పేరవరంలో గల శ్రీ వశిష్ట గౌతమి మహాపిరమిడ్ ధ్యాన శక్తి క్షేత్రం ఏవీని ప్రదర్శించారు. అనంతరం మాట్లాడిన ట్రస్ట్ సభ్యులు గత నవంబర్ 11న బ్రహ్మర్షి పత్రీజీ జన్మదినం రోజు శ్రీ వశిష్ట గౌతమి మహాపిరమిడ్ ధ్యాన శక్తి క్షేత్రం మొదటి వార్షికోత్సవం జరుపుకున్నామని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 13 నుంచి 19 వరకు నిర్వహించే ఉగాది ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ రావాలని ఆహ్వానించారు. కర్నాటక రాష్ట్రం, చిత్రదుర్గ జిల్లా,ఆదివల్ గ్రామంలో గల మహామైత్రేయ పత్రీజీ పిరమిడ్ గురించి ట్రస్ట్ సభ్యులు వివరించారు. మహామైత్రేయ పత్రీజీ పిరమిడ్ కర్నాటక రాష్ట్రంలో రెండవ అతిపెద్ద మెగా పిరమిడ్ అని తెలిపారు. లైట్ వర్కర్స్ టీం గురించి నిర్వాహకులు రంజిత్ కుమార్ వివరించారు. బ్రహ్మర్షి పత్రీజీ ఆశయ సాధనలో భాగంగా అందరికీ ధ్యానాన్ని అందించాలన్న ఉద్దేశంతో లైట్ వర్కర్స్ టీవీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విజయవాడ సమీపాన గల మానససరోవరం సిద్ధార్థ పిరమిడ్ గురించి మానససరోవర ధ్యాన ఆశ్రమ వ్యవస్థాపకులు కళ్లం రామిరెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 11 వ తేదిన మానససరోవరం 13వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆహ్వానించారు. ఖమ్మం జిల్లా పిండిప్రోలు గ్రామంలో గల కాస్మిక్ వ్యాలీ గురించి కాస్మిక్ వ్యాలీ ట్రస్ట్ వైస్ చైర్మన్ రఘురాంప్రసాద్, కాస్మిక్ వ్యాలీ ఇంటర్నేషనల్



అసోసియేట్ మెంబర్ శ్రీకాంతి లు వివరించారు.

జ్ఞానమే అన్నింటికన్నా గొప్పది అని బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు అన్నారు.

ధ్యానం వల్లనే జ్ఞానం వస్తుందని, ధ్యానం వల్లనే కర్మరహితం అవుతుందని, కర్మ రహితం వల్లనే మోక్షం లభిస్తుందని బ్రహ్మర్షి పత్రీజీ చెప్పేవారని బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు తెలిపారు. జ్ఞానంతోనే కర్మలు దగ్ధం అవుతాయని, జ్ఞానం పొందినప్పుడే అజ్ఞానం తొలిగిపోతోందన్నారు. ఆత్మకు మించింది లేదని, అన్నింటికంటే ఆత్మే గొప్పదని, ఆత్మేసత్యమని చెప్పారు. ప్రతి ధ్యాని మాస్టర్ గా ఎదగాలని బ్రహ్మర్షి పత్రీజీ ఆకాంక్షించేవారని, ఎంత ఎక్కువ జ్ఞానం ఉంటే అంత గొప్ప మాస్టర్ గా ఎదుగుతారని తెలిపారు. భీమవరంలో ప్రతి నెల 1,2,3 తేదిల్లో జరిగే ఆత్మజ్ఞాన శిక్షణ శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆహ్వానించారు. జ్ఞానం పెంచుకునేందుకు ప్రతి ఒక్కరూ సరైన ధ్యానం చేయాలని, ఆత్మజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలను చదవాలని, ఆత్మజ్ఞానం బోధించే వారి సందేశాలు వినాలని, ధ్యానం మార్గంలో సేవ చేయాలని సూచించారు. అనంతరం ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ధ్యాన సప్తాహం ప్రాజెక్టు చైర్మన్ సంగీతబాబు, బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావును ఘనంగా సన్మానించారు.



## మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు

తొర్రూరు, డిసెంబర్ 27 వాయిస్ టుడే : మండలంలోని వెలికట్ట గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచ్ బందు శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని వెలికట్ట గ్రామ శివారు పాల కేంద్రం సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంచినీటి సమస్య పరిష్కారానికై బోరు మోటరు బిగించారు. గ్రామంలోని 1వ వార్డులోమంచినీటి సమస్య పరిష్కారానికి బోరు మోటారు బిగించేందుకు పంచాయతీ పాలకవర్గం తొలి తీర్మానం చేసింది. దానిలో భాగంగా బోరు మోటార్ ను శనివారం సర్పంచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ అనిల్ రావు, వార్డు సభ్యులను సత్కరించారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలు తమపై నమ్మకంతో పంచాయతీ ఎన్నికల్లో గెలిపించారని,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఒక్కో సమస్య దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.ప్రజలకు అవసరమైన పనులకు తీర్మానం చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. గ్రామ ప్రజలకు శుద్ధ జలాలు నిత్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు.తాగునీటి సమస్యతోపాటు ప్రతి కాలనీలో సీసీ రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. ప్రజలు ఐదేళ్లపాటు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అల్లంనేని అనిల్ రావు,వార్డు సభ్యులు బందు సంపత్ కుమార్, దీకొండ బాలకృష్ణ,యాసారపు సోమయ్య,వీరమనేని రమేష్ రావు, అల్లం వెంకన్న,మడిపెద్ది సుభద్ర, కొమ్ము శారద, భోగ సుజాత, నాయకులు లింగారావు, కొమ్ము ప్రవీణ్, కాలు నాయక్, బసనబోయిన మురళి, బసనబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్ మరణం తీరనిలోటు

తొర్రూరు, డిసెంబర్ 27 వాయిస్ టుడే : నెల్లికుదురు మండల ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ బానోత్ రవీందర్ అకాల మరణం నెల్లికుదురు గ్రామ ప్రజలకు అతని కుటుంబానికి తీరని లోటు అని తొర్రూరు ఎంపీడీవో కార్యాలయం సూపరిండెంట్ రాజేశ్వరి అన్నారు ఇటీవల రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా మొదటి విడత ఎన్నికల విధులలో పదవ తారీకు డిసెంబర్ నా విధులు నిర్వహిస్తూ అకస్మాత్తుగా పిట్స్ రావడంతో క్రిందపడి తలకు బలమైన గాయమై రక్తం గడ్డ కట్టడంతో వరంగల్ లోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ శనివారం మరణించిన సందర్భంగా తొర్రూరు మండల పరిషత్ కార్యాలయంలో రవీందర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ మాట్లాడుతూ మరణించిన రవీందర్ కు కుమారుడు, కూతురు , భార్య ఉన్నారని రవి మరణంతో ఆయన కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిందని వారు తెలిపారు.ఎన్నికల విధులు నిర్వహిస్తూ ఆకస్మికంగా ఫీట్స్ వచ్చి చికిత్స పొందుతూ మరణించిన బానోత్ రవీందర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర నాయకులు బాల్నే సతీష్ అన్నారు .ఈ కార్యక్రమంలో తొరూరు ఏపీవో మధు, హౌసింగ్ ఏఈ హిమబిందు, సి ఓ ప్రతాప్ సింగ్ మండల ఆఫీస్ సిబ్బంది వినయ్ కుమార్, స్వప్న,వరప్రసాద్ టి ఏ లు శ్రీ కిషన్, సందీప్ ఫీల్డ్ అసిస్టెంట్లు గూడేల్లి యాకయ్య, కొమ్ము పద్మ ,ఉమా రజిత, ఫరీద్, కుంట యాకన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమికవిద్య బలోపేతానికి కృషి



తొర్రూరు, డిసెంబర్ 27 వాయిస్ టుడే : పూర్వ ప్రాథమిక విద్యా బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఏసీడీపీఓ జి. విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని వెలికట్ట గ్రామ అంగన్వాడి కేంద్రం%-%3 లో శనివారం పూర్వ ప్రాథమిక విద్యా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏసీడీపీఓ మాట్లాడుతూ.... రెండున్నర ఏళ్ల వయసున్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి ఆహ్లాదకర వాతావరణంలో పూర్వ ప్రాథమిక విద్య అందించనున్నామని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి వారి ఆరోగ్యం, విద్యపై దృష్టి సారించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు సులభమైన పద్ధతుల్లో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనుబాబు, ఉపాధ్యాయులు ప్రభాకర్, దండె నర్సయ్య, సిఆర్పి వీణ, అంగన్వాడి టీచర్ రాజ్యలక్ష్మి, హెల్పర్లు సరిత , పద్మ తదితరులు పాల్గొన్నారు.




## రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం అమలు

**దళారుల వ్యవస్థకు తావు లేకుండా ప్రభుత్వ పథకాలు**

**కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే నాయిని**

హనుమకొండ, వాయిస్ టుడే: ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పాలన దిశ పూర్తిగా మారిందని..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి,సంక్షేమం రెండూ సమతుల్యంగా అమలవుతున్నాయని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ, కాజీపేట మండలాలకు చెందిన 84 మంది లబ్ధిదారులకు 84లక్షల 9వేల 744రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలనలో పరిమితులకే పరిమితమైన పథకాలు నేడు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరుతున్నాయని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నియోజకవర్గంలో ఎలాంటి పైరవీలు,సిఫారసులు,దళారుల వ్యవస్థకు తావు లేకుండా ప్రభుత్వ పథకాలు అమలు అవుతున్నాయని స్పష్టంగా చెప్పారు. ప్రజలకు న్యాయం జరగాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నేరుగా ప్రయోజనం అందేలా వ్యవస్థను శుద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. పేదలు,మహిళలు,మైనారిటీల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ రాజకీయ అజెండా అని,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.





# దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి కృత్రిమ అవయవాల పంపిణీ

- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఉచిత కృత్రిమ కాళ్ళ పంపిణీ శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి...
- ఆలయ ఫౌండేషన్, భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి సహకారంతో కృత్రిమ అవయవాల అందజేత
- సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి సేవాభావాన్ని ప్రశంసించిన మంత్రి....

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 27: దివ్యాంగుల్లో ఆత్మస్థర్యాన్ని పెంపొందించడానికి కృత్రిమ అవయవాల పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆధ్వర్యంలో భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి సహకారంతో వరంగల్ జిల్లా పరిధి కొత్తవాడ లోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ళ పంపిణీ శిబిరాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మంత్రి ప్రసంగించారు.

ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ కాళ్లు చేతులు లేని దివ్యాంగుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, నిర్వాహకులు సీనియర్ ఐ ఏ ఎస్ నరహరి సేవలను మంత్రి ప్రశంసించారు, సొంత ఊరిలో ఆసుపత్రి నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని, విద్యా వికాసం కోసం, యువతి యువకులకు ఉపాధి కొరకు ఆలయ ఫౌండేషన్ వారు సేవలు అందిస్తున్నారని , ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ముంపుకు గురైన ప్రాంతాలలో నిత్యవసర సరుకులను అందించారని, గత 12 సంవత్సరాల కాలం నుండి ట్రస్టు ద్వారా ప్రజలకు సామాజిక సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని అన్నారు. సేవే మార్గంగా ముందుకు పోతున్న క్రమంలో మహావీర్ సొసైటీ వారు భాగస్వాములు కావడం మరింత బలాన్ని ఇచ్చిందని తెలిపారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కలచి వేస్తాయని, వారికి ప్రభుత్వం ఆసుపత్రుల్లో కృత్రిమ అవయవాలు అందిస్తారని, అవి అధిక బరువు తో కూడుకొని ఉంటాయని, వాటిని వినియోగించుకోవడం దివ్యాంగులకు కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుందని, ఈ ట్రస్ట్ ద్వారా అందించే పరికరాలు నాణ్యతతో పాటు తక్కువ బరువుతో దివ్యాంగులు వినియోగించుకునే విధంగా ఉపయుక్తం గా ఉన్నాయని అన్నారు. దివ్యాంగు లైనప్పటికీ అసాధ్యాలను సుసాధ్యం చేసిన వ్యక్తులు ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఉన్నారని అన్నారు. కరీంనగర్ స్థానికత్వం ఐనప్పటికీ సొంత గడ్డకు మంచి చేయాలన్న సంకల్పంతో ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న వారి సేవలు మరువ లేనివని దేశం గర్వించదగ్గ వ్యక్తుల్లో నరహరి ఒకరని, అట్టడుగు స్థాయి నుండి ఉన్నతం గా ఎదిగారని, మారు మూల తండాల్లో అనేక వైద్య శిబిరాలు నిర్వహించారని పేదల కోసం వందలాది రక్త దాన శిబిరాలు నిర్వహించారని, వేలాదిమంది దివ్యాంగులకు కృతిమ అవయవాలతో పాటు ట్రై సైకిల్ లు, వీల్ చైర్లు వినికిడి యంత్రాలను అందజేస్తున్నారని, అంతే కాకుండా పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీ లలో విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తున్నారని, మంత్రి కొనియాడారు. కృత్రిమ పరికరాలు అమర్చుకున్న దివ్యాంగుల కు ఏమైనా సమస్యలు తలెత్తితే వారి సౌకర్యార్థం ప్రతి బుధవారం ఐదుగురు అవసరార్ధులను హైదరాబాద్ లోని మహావీర్ సొసైటీ కి తీసుకువెళ్ళి చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ లో క్యాంప్ ఏర్పాటు చేసి కృత్రిమ పరికరాలు అందించడం ఆనందంగా ఉందని, నగరంలో రెండు రోజుల పాటు శిబిరం ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలుగకుండా శిబిరం నిర్వహించడం ముదావహం అని ఆలయ ఫౌండేషన్ ద్వారా విద్యా వైద్యం తో పాటు అనేక సేవా సామాజిక కార్యక్రమాలను చేయడం సంతోషం గా ఉందని ఒక ఐ ఏ ఎస్ అధికారి తన స్వంత రాష్ట్రం లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని అన్నారు. విధి నిర్వహణలో భాగం గా ఎంతటి పని ఒత్తిడి ఉన్నా ఇందుకోసం ప్రత్యేక టీం ను ఏర్పాటు చేసుకొని నిర్వహిస్తున్నందుకు మేయర్ కొనియాడారు.

సీనియర్ ఐ ఏ ఎస్ నరహరి మాట్లాడుతూ

ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడానికి అన్ని విధాలుగా సహకరించిన మంత్రి , వరంగల్ జిల్లా అధికార యంత్రాంగం, కలెక్టర్, బల్దియా మేయర్, కమిషనర్ లకు ధన్యవాదాలు తెలిపిన ఆయన తన తండ్రి మరణం అనంతరం సాంప్రదాయం ప్రకారం కర్మ కార్యక్రమాలు నిర్వహించడం భోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ అని ఏ కార్యం చేయాలన్న డబ్బే ప్రధానం అని భావించిన క్రమం లో ఈ సంస్థను నడిపిస్తున్న తన మిత్రులు, కుటుంబసభ్యులు, మహావీర్ ట్రస్ట్ వారి సహకారంతో మొదటిసారి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మూడు ప్రాంతాల్లో కృత్రిమ అవయవాల క్యాంపు ను తన మిత్రుడి ప్రథమ వర్ధంతి సందర్భం గా నిర్వహించడం జరిగిందని, అప్పుడు 400 మందికి మహావీర్ సంస్థ ఆధ్వర్యం లో సంస్థ సెక్రెటరీ సహకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి తెలంగాణ జిల్లాల్లో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. కాళ్ళు అమర్చే క్రమం లో ముఖ్య ఘట్టం పరికరాల తయారు చేయడానికి సంస్థ బృందం మొత్తం ఇక్కడికి వచ్చిందని మూడు రోజుల పాటు ఇక్కడే ఉండి కొలతలు తీసుకొని తయారు చేసి ఆ పరికరాలను ఆ అవయవాలకు అమర్చి దగ్గరుండి వాటి పనితీరును పరిశీలిస్తారని, గతం లో రాష్ట్ర వ్యాప్తం గా వివిధ ప్రాంతాల్లో క్యాంపు లు ఏర్పాటు చేసినపుడు వరంగల్ ప్రాంతం లో కృత్రిమ అవయవ అవసరార్ధులు ఎక్కువ సంఖ్యలో ఉంటారని తమ దృష్టికి రావడం వల్ల ఇక్కడ క్యాంప్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి 3- 4 సం.లకు ఒకసారి పరికరాలను మార్చాలని అన్నారు. ఈ శిబిరం ద్వారా సుమారు 150 మందికి కృత్రిమ అవయవాలకు అందిస్తూన్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ అనంత శక్తుల సమ్మోహన కేంద్రాలు ఆలయాలు అని అలాంటి ఆలయాల ద్వారా ప్రశాంతత శక్తి వస్తుందని, ఈ ఫౌండేషన్ స్థాపకుల జీవితాలను మార్చడానికి దోహదం చేస్తాయని జన్మ తహా, ప్రమాదం లో అవయవాలను కోల్పోయినపుడు మానసిక ఒత్తిడి కలుగుతుందని ఇలాంటి యాంత్రీకరించిన పరికరాలు ఎక్కువ ధరకు లభించే క్రమం లో వాటిని ఏర్పాటు చేసుకోలేని తరుణం లో ఇలాంటి ఎన్ జీ ఓ ద్వారా మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అని ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తి దాయకం గా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భం గా అవసరార్ధులకు మంత్రి మేయర్ కలెక్టర్ లు కృత్రిమ అవయవాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తోపాటు కార్పొరేటర్లు ఆడెపు స్వప్న బసవరాజు కుమారస్వామి, కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, ట్రస్టు సీఈఓ రమేష్ బాబు, భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ ఐఏఎస్ అధికారిని కలిసిన దాస్యం విజయ్ భాస్కర్



హనుమకొండ, వాయిస్ టుడే: ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరిని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ శనివారం కలిశారు. వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చిన నరహరిని వడ్డేపల్లి నివాసానికి ఆహ్వానించి పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు. దివ్యాంగుల కోసం నరహరి చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి చర్చించారు. సీనియర్ ఐఏఎస్ అధికారిగా నరహరి చేస్తున్న సేవలను కొనియాడారు. పలు సామాజిక,రాజకీయ అంశాలపై నరహరితో చర్చించారు.



## సక్రమంగా పనిచేసిన ఉద్యోగులకు సమాజం నుంచి గుర్తింపు అవసరం

### విద్యుత్ ఉద్యోగులను సన్మానించిన లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్

చిగురుమామిడి, డిసెంబర్ 27 (వాయిస్ టుడే): గ్రామాల్లో ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తూ విధులను సక్రమంగా నిర్వహించే ఉద్యోగులకు సమాజం నుంచి తగిన గుర్తింపు లభించాలన్న ఉద్దేశంతో లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో ఇటీవల జరిగిన ఉద్యోగుల బదిలీల నేపథ్యంలో, గత కొంతకాలంగా ఇందుర్తి గ్రామంలో లైన్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన బోనాద్రి రాములు పదోన్నతిపై సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్‌గా తాడికల్ కు బదిలీ కాగా, ఆయన స్థానంలో రేకొండ గ్రామ వాస్తవ్యుడు నల్లగొండ జిల్లాలో లైన్మెన్‌గా పనిచేసిన తీగల రవీందర్ పదోన్నతిపై ఇందుర్తికి లైన్ ఇన్స్పెక్టర్‌గా నియమితులయ్యారు.

ఈ సందర్భంగా లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి, సెక్షన్ ఏఈ అన్వేష్, సబ్ ఇంజనీర్ హరీష్‌లు కలిసి బదిలీపై వెళు న్న లైన్ ఇన్స్పెక్టర్ బోనాద్రి రాములు, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన లైన్ ఇన్స్పెక్టర్ తీగల రవీందర్‌లను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు సహజమేనని, అయితే ఎక్కడ పనిచేసినా విధులను నిబద్ధతతో, బాధ్యతతో నిర్వర్తించినప్పుడే ఇలాంటి సామాజిక గుర్తింపు లభిస్తుందని అన్నారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, గ్రామాల్లో నిరంతర సేవలందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుర్తి గ్రామంలో పనిచేసిన సమయంలో బోనాద్రి రాములు రైతుల సమస్యల పరిష్కారంలో ముందుండి సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్లు ప్రసాద్, బండి రాజయ్య, జేఎల్ఎం రమేష్, చరణ్, బాబురావు, ఆఫీస్ సబార్డినేటర్ పోతరవేణి కుమారస్వామి, సెక్షన్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాడ్రన్ కబడ్డీలో దూసుకుపోతున్న కరీంనగర్ జిల్లా జట్టు

### రాష్ట్ర స్తాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన

### జట్టుకు ఉత్తేజాన్నిస్తున్న జిల్లా అధ్యక్షుడు సంపత్ రావు

జమ్మికుంట డిసెంబర్ 27 (వాయిస్ టుడే): ఖమ్మం జిల్లా కామేపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న మోడ్రన్ కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీల్లో రెండవ రోజు లీగ్ దశలో కరీంనగర్ జిల్లా జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి ప్రత్యర్థులను చిత్తు చేసింది. మొదటిమ్యాచ్ లో సంగారెడ్డి జిల్లా జట్టు 22 పాయింట్లు సాధించగా కరీంనగర్ జిల్లా జట్టు 70 పాయింట్ల తో ఘన విజయం సాధించింది. రెండవ మ్యాచ్ లో వరంగల్ జిల్లా జట్టు 26 పాయింట్లు సాధించగా కరీంనగర్ జిల్లా జట్టు 47 పాయింట్ల తో విజయం సాధించారు. కరీంనగర్ జిల్లా జట్టును అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు దగ్గరుండి ఉత్తేజ పరిచాడు. అనంతరం సంపత్ రావు మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన రెండు మ్యాచ్ ల్లో జిల్లా జట్టు సభ్యులు కలిసికట్టుగా ఆడి అద్భుత విజయాలు సాధించారని కొనియాడారు. రాబోయే మ్యాచ్ లల్లో కూడా ఇదే రకమైన ప్రతిభను కనబరుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అద్భుత ప్రతిభ కనబరిచిన కరీంనగర్ జిల్లా జట్టు క్రీడాకారులను మోడ్రన్ కబడ్డీ ఫౌండర్ కోటం రాంరెడ్డి,జిల్లా అధ్యక్షుడు సంపత్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడ్రన్ కబడ్డీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తో పాటు కార్యదర్శి మావునూరి అంజయ్య, ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, మాడ గౌతంరెడ్డి గార్లు ఉన్నారు.

## తెలంగాణ పద్మశాలి రాష్ట్ర ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం




చిగురుమామిడి, డిసెంబర్ 27 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలి సామజిక వర్గం నుండి ఉప సర్పంచ్‌గా బింగి రాజేంద్రప్రసాద్, నాలుగో వార్డు మెంబర్‌గా బింగి మాధవిగణేష్ ఘన విజయం సాధించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చేనేత (పద్మశాలి) ఐక్య వేదిక ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్య వేదిక ఉపాధ్యక్షులు గాజుల భగవాన్ నేత, జిల్లా సలహాదారు గుండ్లపల్లి కనకయ్య, మండల అధ్యక్షులు గోలి వెంకటనారాయణ, మండల కార్యదర్శి కోమటి నారాయణ, మోర రవీందర్ తదితరులు విజేతలను శాలువాలతో కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అంచలంచెలుగా ఎదిగి మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ పద్మశాలి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పద్మశాలీలు తమ సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ ఎదుగుదల కోసం ‘ఐక్యతే మహాబలం అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. ఓటు బ్యాంకుగా మాత్రమే కాకుండా, అధికారంలో వాటా సాధించేలా పద్మశాలీలంతా ఏకతాటిపైకి రావాలన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో స్థానిక సాధారణ ఎన్నికల్లో తమను గెలిపించిన గ్రామ మరియు వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం తమ శాయశక్తుల కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బింగి లక్ష్మీనారాయణ, తౌటు గంగారంతో పాటు పలువురు పద్మశాలి కులస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ఘనంగా ప్రారంభం

### సమాజ సేవతోనే విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం: వక్తలు

చిగురుమామిడి, డిసెంబర్ 27 (వాయిస్ టుడే): జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హుస్నాబాద్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించనున్న శీతాకాల ప్రత్యేక శిబిరం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ జంగా శిరీష రమణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవలో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పచ్చదనం%-%పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన, మూఢనమ్మకాలు మరియు సామాజిక దురాచారాల నిర్మూలన వంటి కార్యక్రమాల ద్వారా సమాజ శ్రేయస్సుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలందించాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ఎన్ఎస్ఎస్ ఇందిరాగాంధీ జాతీయ అవార్డు గ్రహీత సుంకోజి మనోహరాచారి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం లక్ష్యాలను వివరించారు. ఎన్ఎస్ఎస్‌లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు కలిగే సామాజిక, వ్యక్తిత్వ వికాస ప్రయోజనాలను తెలియజేశారు. వాలంటీర్లను ఉత్తేజపరచేందుకు వారు ఆలపించిన గానం సభను ఆకట్టుకుంది. కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ “గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది” అని పేర్కొంటూ, గ్రామాభివృద్ధిలో విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా భాగస్వాములు కావాలని కోరారు. మండల విద్యాధికారి వోజ్జల పావని మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, సేవ ద్వారా మనో వికాసంతో పాటు వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని అన్నారు. గ్రామ వైద్యాధికారిణి నిహారిక గ్రామీణ మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను వివరించి, వాటిపై అవగాహన కల్పించడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. ఇందిర నైనా దేవి ఏడు రోజులపాటు నిర్వహించనున్న శిబిర కార్యక్రమాల వివరాలను తెలిపారు. వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని గ్రామ ఉపసర్పంచ్ రాజు పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ బాలరాజు వాలంటీర్లతో గ్రామాభివృద్ధి, సమాజ శ్రేయస్సుకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్, మంతెన ప్రియాంక, అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం 28 డిసెంబరు 2025

# జిల్లాలో ఏడాది కాలంలో 326 మంది మావోయిస్టుల లొంగుబాటు

**సుమారుగా 30 కోట్ల రూపాయల గంజాయి స్వాదీనం**

**సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ,చైతన్యం పేరుతో జిల్లాలో మత్తు పదార్థాలపై అనేక కార్యక్రమాల ఏర్పాటు**

**అసాంఘీక కార్యకలాపాల నియంత్రణ,శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసుల పనితీరు ప్రశంసనీయం**

**జిల్లా పోలీసుల వార్షిక నివేదిక-2025 ను విడుదల చేసి,మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 27: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో పోలీసు అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అసాంఘిక కార్యకలాపాలను అదుపు చేయడంలో,శాంతిభద్రతల పరిరక్షణలో ముందంజలో ఉన్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు వార్షిక నివేదిక-2025 సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ముందుగా వార్షిక నివేదిక బుక్ లెట్ ను విడుదల చేశారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ శాంతి భద్రతలకు సంబంధించి నివేదికలోని వివరాలను వెల్లడిస్తూ గత ఏడాదితో పోలిస్తే 9.65 శాతం నేరాల శాతం పెరిగిందని గత ఏడాది 5636 కేసులు నమోదు కాగా,ప్రస్తుత సంవత్సరం 2025లో 6180 కేసులు నమోదు కావడం జరిగిందని,దారి దోపిడీ 01, దోపిడిలు 05 కేసులు,దొంగతనాలు 307 కేసులు నమోదు కాబడ్డాయి.హత్యలు 23,మానభంగాలకు సంబంధించి ఏడాదిలో 83 కేసులు నమోదు కాబడ్డాయని వీటితో పాటు వరకట్న మరణాలు,డొమెస్టిక్ నేరాలు తగ్గు ముఖం పట్టగా,గత సంవత్సరం ఎస్సీ/ ఎస్టి కేసులు 102 నమోదు కాగా,ఈ ఏడాది 122 నమోదయ్యాయని,పోక్సో కేసులు గత ఏడాదిలో 105 కేసులు నమోదు కాగా,ఈ ఏడాది 128 కేసులు నమోదు కాబడ్డాయని ఎస్పీ తెలిపారు.

మహిళలపై నేరాలు తగ్గు ముఖం

గత ఏడాదితో పోలిస్తే 420 కేసులు నమోదు కాగా, ప్రస్తుతం కేవలం 384 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగింది. దీనితో మొత్తం మీద 8.57 శాతం మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. సుమారుగా రూ.28 కోట్ల 54 లక్షల విలువైన గంజాయి పట్టివేతలి జిల్లా పరిధిలో ఈ ఏడాదిలో 70 కేసుల్లో మొత్తం 221మందిని అరెస్టు చేయడంతో పాటు వీరిని నుండి కోట్ల విలువగల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోగా,ఇందులో 5707 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, సుమారుగా 22 కోట్ల రూపాయల గంజాయిని ఈ ఏడాది తగులబెట్టడం జరిగిందని తెలిపారు.చోరీలకు సంబంధించి ఏడాది మొత్తం 307 కేసులలో 3,75,10,691/- రూపాయల సొత్తును కోల్పోగా,141 కేసులలోని 1,21,99,297/- రూపాయల సొత్తును రికవరీ చేయడంలో జిల్లా సీసియస్ పోలీసుల పాత్ర కీలకమన్నారు.లోక్ అదాలత్లో ఈ ఏడాది మొత్తం వివిద రకాల 20,595 కేసులు పరిష్కృతమయ్యాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 15,347 కేసులు నమోదు.సైబర్ సైబర్ క్రైమ్ సంబంధించి 196 కేసులు నమోదు చేయబడ్డాయని ఎస్పీ తెలిపారు.జిల్లా పరిధిలో మొత్తం 1824 కేసులు పరిష్కారం కాగా ఇందులో 07 గురికి జీవిత ఖైదు,ఇద్దరికి 20 సంవత్సరాల జైలు శిక్ష,05 గురికి 10 సంవత్సరాలు,ముగ్గురికి 07 సంవత్సరాల శిక్షలు ఖరారు కాబడ్డాయి. రాబోయ సంవత్సరంలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని,శాంతి భద్రతల పరిరక్షణే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు.ముఖ్యంగా చిన్నపిల్లలపై జరిగే లైంగిక నేరాలు, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాము.రోడ్డు ప్రమాదాల నివారించడం,స్థానికంగా గంజాయి సరఫరా,అక్రమంగా రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమములో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఇల్లందు డిఎస్పి చంద్ర భాను,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కస్తూరిబాలో అధునాతన సౌకర్యాల అభివృద్ధికి చర్యలు

**ఇరవై లక్షలతో అదనపు తరగతి గది ప్రారంభం**

**పాఠశాలలో త్వరలోనే మంచినీటి సౌకర్యం: ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా (వాయిస్ టుడే): సుల్తానాబాద్ మండలంలోని భూపతిపూర్ కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో ఇరవై లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన అదనపు తరగతి గదిశనివారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు, ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి స్వప్న తో పాటు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. స్వాగత నృత్యంతో పాటు విద్యార్థినిలు చేసిన పిరమిడ్ ను ఎమ్మెల్యే స్వయంగా వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులు చేరేందుకు వారి తల్లిదండ్రులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, మండలంలో ఉన్న కస్తూరిబా పాఠశాల నియోజకవర్గంలోని ప్రత్యేక స్థానం కలిగి ఉందని ఈ పాఠశాలలో చదువుతున్న మూడు వందల అరవై మంది విద్యార్థులకు అన్ని రకాల వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని విద్యార్థులు పదవతరగతిలో చక్కటి ఫలితాలను తీసుకువచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో మరో నలభై మంది విద్యార్థుల శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాలలో మంచినీటి సౌకర్యం కు ఇబ్బందులు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే మంచినీటి ఇబ్బందిని తొలగించేందుకు కృషి చేస్తానన్నారు. మరో ఇరవై లక్షల రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు కొందరు పెడదారి పడుతున్నారని వారిని అదుపులోకి తీసుకువచ్చేందుకు పూర్తిస్థాయిలో డ్రగ్స్ నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి వాటిపై శ్రద్ధ వహిస్తున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా డ్రగ్స్ను నిర్మూలించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పాఠశాలకు ఏ అవసరం వచ్చిన తనను సంప్రదించవచ్చని విద్యార్థుల విద్య కోసం ఎప్పుడు ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, భూపతిపూర్ సర్పంచ్. పోచంపల్లి చిన్నయ్య, ఉప సర్పంచ్ కవ్వం పల్లి కార్తీక్, శ్రీ రంగారావు, నరసయ్య పల్లి సర్పంచ్ తిరుమలరావు, నామని రాజిరెడ్డి, గర్రె పల్లి సర్పంచ్ వీర గొని రమేష్ గౌడ్, చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, కవిత విజయేందర్ రెడ్డి, ఉపాధ్యాయినీలు, విద్యార్థినిల తోపాటు పలువురు పాల్గొన్నారు.

## సాగర్ తీరాన క్రికెట్ సందడి

**పోలీస్ గ్రౌండ్‌లో అట్టహాసంగా ప్రారంభమైన టోర్నమెంట్**



నాగార్జునసాగర్ డిసెంబర్ 27 వాయిస్ టుడే ప్రతినిధి: మత్స్యకార యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు స్థానిక మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహంగా సాగింది,శుక్రవారం పైలాన్ కాలనీలోని పోలీస్ గ్రౌండ్ ప్రాంగణంలో క్రికెట్ టోర్నమెంట్ క్రీడా పోటీలను అత్యంత వైభవంగా నిర్వహించారు,ఈ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవా నికి ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుకూరి రాంబాబు, నందికొండ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,కలిసి రిబ్బన్ కట్ చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకుని టోర్నమెంట్‌ను ప్రారంభించారు.అనంతరం అతిథులు స్వయంగా బ్యాటింగ్,బౌలింగ్ చేసి క్రీడాకారుల్లో నూతనోత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల వైపు మళ్లాలి,నిత్యం క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు మధుకూరి రాంబాబు మాట్లాడుతూ నాగార్జునసాగర్ మత్స్యకార సొసైటీ వారు ఐక్యతతో ఇటువంటి క్రీడ పోటీల టోర్నమెంట్ పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయ మని,అన్నారు, మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ మాట్లాడుతూ క్రీడాకారులకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది,గెలుపు ఓటముల కంటే క్రీడల్లో పాల్గొనడం ముఖ్యం,ఇది మత్స్యకార సోదరుల మధ్య ఐక్యతను మరియు స్నేహభావాన్ని పెంపొందిస్తుంది అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ నెల 26 నుంచి 30 వరకు ఐదు రోజుల పాటు ఈ టోర్నమెంట్ కొనసాగనుంది,ఈ క్రీడ పోటీలలో పాల్గొనే జట్టులు,1) గంగపుత్ర,టీం కెప్టెన్ మైలపల్లి శ్రీను,2) ఓజి లయన్స్ టీం కెప్టెన్ సిహెచ్ దేవుడు,3) సాగర్ వారియర్స్ టీం కెప్టెన్ కారే బిన్నీ,4) సాగర్ సూపర్ కింగ్స్ టీం కెప్టెన్ కోడా శివాజీ,5) సాగర్ వేవ్స్ టీం కెప్టెన్ ఓ శివ,జట్లు ఈ పోటీల్లో తలపడుతున్నా యి,విజేతలకు అనంతరం బహుమత ప్రధానం 30 ఉంటుంది,ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మత్స్యకార సంఘం అధ్యక్షులు రమణ,కార్యదర్శి తాతారావు, ఉపాధ్యక్షులు వెంకటేష్,డైరెక్టర్లు,సంఘము నాయకులు,పట్టణ ప్రముఖులు,పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

హుజూర్ నగర్ డిసెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మండలం ఊరు గడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో సోమవారం 12వ రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీకృష్ణ గోదా అష్టోత్తర శతనామావళి. సేవా కాలం. ఆరిగింపు మంగళ శాసనం. పాసురు తాత్పర్యం. పల్లకి సేవలను స్వామివారికి అందించారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో: ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు. పి.శ్రీనివాసచార్యులు. రంగా చార్యులు. గూడేపు శ్రీనివాస్. యరగానీ గోపాలం. గురవయ్య. నరసింహారావు. పూర్ణ. బ్రహ్మం. వెంకటేశ్వర్లు. సత్యనారాయణ. రాంబాబు. సీతమ్మ. అనసూర్య. ఉషారాణి. మమతా. అరుణమ్మ. సక్కుబాయమ్మ. ఎలమంచమ్మ. భార్గవి. అనురాధ. భ్రమరాంబ. లక్ష్మి. ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్. వై రమేష్. వై ఉపేందర్. తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## డీసీసీబీ కొండూరు రవీందర్ రావుకు ఘన సన్మానం

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా డిసెంబర్ 27 వాయిస్ టుడే: కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ రావు ఆత్మీయ సన్మాన కార్యక్రమం కరీంనగర్ పద్మనాయక ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లాలోని సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ సభ్యులు, సీఈవోలు పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాలుగా రైతులకు ఖాతాదారులకు విశేష సేవలు అందిస్తూ విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి, సహకార బ్యాంకులకు దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన వ్యక్తి రవీందర్ రావు అని అన్నారు. సహకార సంఘానికి సేవే, ధ్యేయంగా, ఉద్యోగులకు సంక్షేమమే లక్ష్యంగా, మాటల్లోనే నిజాయితీ పనిలోని నిబద్ధతను ఎల్లప్పుడూ చాటిన మహానుభావుడు కొండూరు రవీందర్ రావు అని కొనియాడారు. సహకార ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకత్వమని, గౌరవ అధ్యక్షులుగా వారు చేసిన సేవలు చిరస్థాయిగా, పదవి విడిచిన సేవ నిలిచిపోతాయన్నారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకై చారితాత్మకమైన జీవో నెంబర్ నలభై నాలుగు సాధనలో కీలక పాత్ర పోషించిన వ్యక్తిని అన్నారు. అనంతరం వారు చేసిన సేవలను సహకార ఉద్యోగుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఈవో బూరుగు సంతోష్, చిన్న కాల్వల సీఈవో వల్లకొండ రమేష్ సిబ్బంది సంబంధిత జిల్లా సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## 4 లక్షల రూపాయల విలువగల వాటర్ ప్లాంట్ గ్రామానికి అందించిన సర్పంచ్ బేత రాంరెడ్డి

హుజూర్ నగర్ డిసెంబర్ 27 (వాయిస్ టుడే ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల్లో సూర్యాపేట జిల్లా మేళ్ళచెరువు మండలం వెంకట్రాంపురం గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన బేత రాంరెడ్డి గ్రామానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు..గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలలో మొదటిగా గ్రామంలో మంచినీటి సౌకర్యం కొరకు తన సొంత ఖర్చులతో సుమారు 4 లక్షల రూపాయల విలువగల కంగన్ ఆల్కలైన్ వాటర్ ప్లాంట్ మేళ్లచెరువు మండల తహసిల్దార్ రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.తనను సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజల ఋణం తీర్చుకోలేనిదని అన్నారు.తన మొదటి పనిలో భాగంగా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని మంచి నీటిని అందించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి,బేత సాయి రెడ్డి,మేళ్లచెరువు సర్పంచ్ పద్మా శ్రీనివాస్ రెడ్డి, చౌటపల్లి సర్పంచ్ బేత ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సైదులు,మాదారం సర్పంచ్ కన్నయ్య, వైస్ సర్పంచ్ మల్రెడ్డి కృష్ణా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాకునూరి భాస్కర్ రెడ్డి,రామచంద్రయ్య, రామకృష్ణారెడ్డి, కాకునూరి వెంకట రెడ్డి ,నాగేళ్ళ సత్యం, మాదారం మాజీ సర్పంచ్ భోగాల మోహన్ రెడ్డి,మేళ్లచెరువు మాజీ సర్పంచ్ వర్రా వెంకట రెడ్డి,పెదవీడు ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్, వార్డు నెంబర్ శ్రీనివాస్,వేణుగోపాల్ రెడ్డి,చక్రవర్తి, వెంకట్రాంపురం ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



## ఉమ్మడి మెదక్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ కమిటీ ట్రైనింగ్

ఝరాసంగం సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 27: జహిరాబాద్ ఆదివాసి కాంగ్రెస్ కమిటీ (ఎస్టీ సెల్ డిపార్ట్మెంట్) ఆధ్వర్యంలో జహీరాబాద్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్టీ సేల్ కోఆర్డినేటర్ (జహీరాబాద్ పార్లమెంట్) బానోత్ రాజు నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ చవాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. ఉమ్మడి మెదక్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ కమిటీ ట్రైనింగ్ క్యాంప్‌ను జనవరి 3, 4, 5 తేదీలలో సంగారెడ్డి హెడ్‌క్వార్టర్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి సభ్యుడు ఈ ట్రైనింగ్ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరవ్వాలని సూచించారు. కార్యక్రమంలో నూతన సర్పంచ్‌లకు ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు శేఖర్ పవార్, ప్రేమ్ రాథోడ్, గోవింద్ రాథోడ్, బానోత్ సుభాష్, వినోద్ రాథోడ్, కిషన్ చవాన్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ బానోత్, అలాగే నారాయణ, ఆకాష్, ఫుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి 63పై ఘోర రోడ్ ప్రమాదం లారీ,కారు డీ కొని భార్యభర్తలు మృతి...



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 27: జగిత్యాల-ఆర్మూర్ జాతీయ రహదారి 63 పై శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.

స్థానికులు వివరాల ప్రకారం... జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణం అరపేట గ్రామ శివారులో పెద్ద గుండు ఆర్మూర్ వైపు వెళ్తున్న లారీ జగిత్యాల వైపు వెళ్తున్న కారు ఢీకొన్న ఘటనలో భార్యాభర్తలు మరణించారు. ఈ ఘటనలో కూతురు క్షేమంగా బయటపడగా,తీవ్ర గాయాలైన భార్యాభర్తలను మెరుగైన చికిత్స కొరకు నిజామాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించారు.వీరు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణానికి చెందిన వారిగా గుర్తించమన్నారు. కోరుట్ల,మెటుపల్లి జాతీయ రహదారిపై కాసేపు ట్రాఫిక్ జామ్ అవ్వగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్లియర్ చేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రజా పాలన ఆమోదానికి నిజమైన ముద్ర సర్పంచ్ ఎన్నికలు

**హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ హవా – ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు**

**బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందంలో ఒక్కటైనా కాంగ్రెస్ విజయాన్ని ఆపలేకపోయారు – హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**





హుజురాబాద్ డిసెంబర్ 27 (వాయిస్ టుడే): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లో ఘన విజయం కొనసాగుతుందని దాంట్లో భాగంగా ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం సాధించారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున కరీంనగర్ పట్టణంలోని ఇందిరా భవన్(డీసిసి) కార్యాలయంలో జరిగిన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా,బీసీ మంత్రిత్వ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షుడు,చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం, ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్, మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ, శాసన మండలి సభ్యుడు వెంకట్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు మల్లేష్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,సుడా చైర్మెన్ నరేందర్ రెడ్డి,మాజీ శాసన సభ్యులు,వివిధ హెూదాల్లో ఉన్న నాయకులతో పాటు ఆయన హాజరయ్యారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ హుజురాబాద్ నుండి అధిక స్థానంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఎన్నికయ్యారని,నిధులు కేటాయించే విషయంలో ఎక్కువ నిధులు హుజురాబాద్ కేటాయించాలని కోరారు.హుజూరాబాద్ లో ఇద్దరు ఎంపీలు,ఒక ఎమ్మెల్యే ఎన్ని ప్రచారాలు చేసినా కాంగ్రెస్ అఖండ విజయాన్ని ఆపలేకపోయాయని,ఇదే స్ఫూర్తిని ప్రభుత్వం నుండి వచ్చే పనులను,సంక్షేమ పథకాలు ప్రజలు అందించేలా కృషి చేసేలా కృషి చేస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలుపుతూ,ఎన్నికల తర్వాత పార్టీ నిర్మాణం కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన పాల్వంచ రాజేష్

ముదిగొండ మండలం డిసెంబర్ 27 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన పాల్వంచ రాజేష్ ఎంపీ వద్దిరాజు రవి చంద్ర, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ముఖ్య ప్రధాన అనుచరుడిగా కొనసాగుతూ ఖమ్మం జిల్లాలో భారత రాష్ట్ర సమితి పార్టీని బలోపేతం చేశారు అంతే కాకుండా ముదిగొండ మండలంలోని పండ్రేగుపల్లి,న్యూ లక్ష్మీపురం పలు గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల గెలుపులో కీలక పాత్ర పోషించారు ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుండి మహబూబాద్ మంత్రి కేటీఆర్ తో కలిసి వెళ్ళి నూతనంగా ఎన్నికైన భారాస సర్పంచులను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవి చంద్ర పాల్వంచ రాజేష్,నానబాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఐలు తరపున పోటీ చేస్తున్న “మందడపు”

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 27: ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తరపున తెలంగాణ బార్ కౌన్సిల్ కు పోటీ చేస్తున్న మందడపు శ్రీనివాస రావు శనివారం నాడు హైకోర్టు ప్రాంగణం లోని తెలంగాణ బార్ కౌన్సిల్ కార్యాలయం లో తన నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారధి ఐలు నేషనల్ కౌన్సిల్ మెంబర్లు జలసూత్రం శివరామ్ ప్రసాద్, ఏడునూతల శ్రీనివాసరావు, ఐలు మహిళా వింగ్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యులు గాదె సునంద, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐలు నాయకులు కటికం పుల్లయ్య, రావిలాల రామా రావు, కిలారు పురుషోత్తం రావు, పోశం భాస్కర రావు, వుడతనేని శ్రీనివాస రావు, తెల్లబోయిన రమేష్, ఉప్పు అరుణ్, దేశబోయిన రాజేంధర్, దూదిపాల రవి కుమార్ పాల్గొన్నారు.

## మృతదేహంతో టోల్ ప్లాజా వద్ద రాస్తారోకో

**నష్టపరిహారం చెల్లించాలంటూ కుటుంబ సభ్యుల ఆందోళన**

**భారీగా రెండు కిలోమీటర్ల మేర స్తంభించిన ట్రాఫిక్**

**ట్రాఫిక్ లో చిక్కుకున్న శాసనసభ్యులు బిఎల్ఆర్**



మాడుగుల పల్లి డిసెంబర్ 27( వాయిస్ టుడే ): మాడుగుల పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద శనివారం ఉదయం అశోక లేయలాండ్, పల్సర్ బైక్ ఢీకొనగా మండల కేంద్రానికి చెందిన యువకుడు కొండ నాగరాజు (30 ) అక్కడికక్కడే మృతి చెందగా బైక్ వెనకాల ఉన్నటువంటి గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ నరేంద్రకు తీవ్ర గాయాలయి నల్గొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు కలరు మాడులపల్లిలో టెంట్ హౌస్ వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు యువకుడు మృతి గల కారణం సర్వీస్ రోడ్ లేకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు పెరిగాయని మాడ్గులపల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున టోల్ ప్లాజా వద్దకు చేరుకొని రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు వలన చనిపోతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు చాలా ఇబ్బంది పడ్డారు. టోల్ ప్లాజా సిబ్బంది వచ్చి తమకు నష్టపరిహారం చెల్లించి హామీ ఇవ్వాలని గ్రామస్తులు కుటుంబ సభ్యులు పట్టుబట్టారు స్థానిక ఎస్సై కృష్ణయ్య వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు తన సిబ్బందితో అక్కడి చేరుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి మీకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ట్రాఫిక్ ను విరివింపజేశారు. ట్రాఫిక్ లో మిర్యాలగూడ శాసనసభ్యులు బిఎల్ఆర్ విరుక్కు పోయారు. నిరసన కార్యక్రమంలో మాడుగుల పల్లి సర్పంచ్ ఆరూరి నరేష్, ఉప సర్పంచ్ మల్లెపల్లి ఎంకన్న, సిపిఎం నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునుగోటి యాదగిరి నాయకులు పుల్లెంల నరసింహ పుల్లెంల ఏడుకొండలు. శ్రీకర్ తదితర గ్రామస్తులు మద్దతు తెలిపారు.



## మహిళ అదృశ్యం

ఝరాసంగం సంగారెడ్డి జిల్లా డిసెంబర్27 : ఝరాసంగం మండలం జునేగావ్ గ్రామానికి చెందిన కుమారి రేణుక (19 సంవత్సరాలు), తండ్రి లేట్ నరసింహులు నిన్న అంటే 26 డిసెంబర్ 2025 మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ఈ విషయమై రేణుక తల్లి గొల్ల నాగమణి (45 సంవత్సరాలు) ఝరాసంగం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీస్‌లు అదృశ్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ.. పై ఫోటోలో కనిపిస్తున్న యువతి ఎక్కడైనా కనబడినట్లయితే వెంటనే ఝరాసంగం పోలీసులకు సమాచారం అందించండి” అని కోరుతున్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి సేవాదళ్

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి పాల్గొన్న నాగాసీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 27: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సేవాదళ్ సర్వసభ్య సమావేశం చంద్రుగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు .ఈ సమావేశానికి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న , సేవాదళ్ ప్రతినిధులు ముఖ్య నాయకులు కాంగ్రెస్ శ్రేణులతో కలసి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ వెన్నెముకలాంటిదని పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజల మధ్య ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఘనత సేవాదళ్‌కే దక్కుతుందని ఆయన అంటూ , కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడటం పార్టీ విధానాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో సేవాదళ్ పాత్ర కీలకమని అన్నారు

ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవాదళ్ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్ రావు ,జిల్లా అధ్యక్షులు తేశబోయిన. నర్సింహారావు, టిపిసిసి జనరల్ సెక్రెటరీ ధర్మారావు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ వీరబాబు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి ,బొజ్జనాయక్ నూతనంగా ఎన్నికయిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు,సేవాదళ్ ,యూత్ కాంగ్రెస్ , నాయకులు పాల్గొన్నారు .

## జమ్మికుంటలో టా ప్ర సర్వసభ్య సమావేశం

**– ముఖ్య అతిథిగా హాజరైన జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగ చంద్రయ్య**



జమ్మికుంట డిసెంబర్ 27 (వాయిస్ టుడే): తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జమ్మికుంట యూనిట్ సర్వసభ్య సమావేశం పట్టణములోని చాణక్య డిగ్రీ కళాశాలలో టా ప్ర జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగ చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశములో ముఖ్య అతిథులుగా టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, గౌరవ అధ్యక్షుడు కట్ట నాగభూషణ చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట యూనిట్ గత మూడు సంవత్సరములుగా పెన్షనర్స్ కు అందించిన సేవలను కొనియాడినారు. పెన్షనర్స్ పెన్షనరీ బెనిఫిట్స్, ఈ హెచ్ ఎస్ ఓ పి ఎస్ అమలు కొరకు జిల్లా రాష్ట్ర శాఖలు తీసుకున్నటువంటి అనేక ధర్నా కార్యక్రమాలలో పాల్గొని జమ్మికుంట శాఖ ప్రతిష్టను ఇనుమడింప చేయడము అభినందించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము పెన్షనరీ బెనిఫిట్స్ ఏక మొత్తంగా పెన్షనర్స్ అందరికీ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేస్తూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరము ఎన్నికల అధికారి చందుపట్ల జనార్ధన్, పరిశీలకులు కట్ట నాగభూషణ చారి ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడిగా శీలం మల్లేశం, అధ్యక్షుడిగా గరిగ చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా చందుపట్ల చక్రపాణి, జక్కు లక్ష్మయ్య, సిహెచ్ సునీత దేవి, ఎస్ సారభద్ర స్వామి, ప్రధాన కార్యదర్శిగా బి ఉమాదేవి, కోశాధికారిగా కే రామచంద్రం, కార్యదర్శులుగా వేల్పు కొండ రామయ్య, సిహెచ్ బాబయ్య, బి రాజయ్య, కాజా మొయినుద్దీన్, జిల్లా కౌన్సిలర్ గా కట్ట నాగభూషణ చారి, మేక మల్ల సుధాకర్, మారేపల్లి మొగిలయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.



## ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి మహెూత్సవాలకు పలువురు నాయకులకు ఆహ్వానం



ఇల్లందకుంట డిసెంబర్ 27 (వాయిస్ టుడే): ఇల్లందకుంట మండలంలోని ప్రసిద్ధ శ్రీ సీతారామచంద్రస్వామి దేవ స్థానంలో ఈ నెల 30న నిర్వహించనున్న ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి మహెూత్సవాలకు కరీంనగర్ జిల్లా లోని కాంగ్రెస్ పార్టీ ప్రముఖులను కలిసి ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ ను, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ లకు ఆహ్వాన పత్రిక అందజేసి, శాలువాల తో సన్మానించి, దేవస్థానం మెమెంటోను బహుకరించారు. ఈ సందర్భంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరు కావాల్సిందిగా పలువురిని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. తప్పకుండా అందరూ ముక్కోటి ఏకాదశి కార్యక్రమానికి రావాల్సిందిగా కోరారు. అలాగే తిరుపతి దేవస్థానం ప్రసాదంగా లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గోడిషాల పరమేష్, , ఎడ్ల కిషన్ రెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు.

## చిగురుమామిడి వద్ద ప్రమాదం పొంచి ఉన్న ప్రధాన రహదారి

**అధికారులకు కానరాదా?.. పాలకులకు పట్టింపు లేదా?**

**ఒకవైపు వాహనాలు వస్తే.. ఇంకోవైపు అంతే సంగతులు**

**ప్రమాదం జరిగాక పరామర్శకేనా పాలకుల పర్యటన?.. అంటున్న స్థానికులు**



చిగురుమామిడి, డిసెంబర్ 27 (వాయిస్ టుడే): చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రమాదం కళ్లముందే కనిపిస్తున్నా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు అగాధంలో పడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి, చిగురుమామిడి పరిధిలో నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం సమీపంలో, ఒక వైపు భారీ కోతకు గురై అత్యంత ప్రమాదకరంగా మారింది. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారి, సరిగ్గా మూలమలుపు వద్దే దెబ్బతినడంతో వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. ఒక వైపు నుంచి వేగంగా వస్తున్న వాహనాలు, మరోవైపు ఎదురుగా వస్తున్న వాహనాలు ఒకేసారి ఎదురుపడితే ప్రమాదం తప్పదన్న పరిస్థితి నెలకొంది. అయినా సరే, కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, సూచికలు కూడా ఏర్పాటు చేయకపోవడం పట్ల వాహనదారులు, స్థానికులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో పరిస్థితి మరింత భయానకంగా మారుతుండటంతో, ఎప్పుడెప్పుడు పెద్ద ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. “ప్రమాదం జరిగాక పరామర్శకు వచ్చి పరామర్శలు చేయడం తప్ప, ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?” అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ రహదారి గుండా స్కూల్ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుంటాయి. అయినా సంబంధిత శాఖలు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తక్షణమే రహదారి మరమ్మతులు, భద్రతా చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.